# 1. వివిధ రకాల పటాలను అర్థం చేసుకోవడం

1. కర్ణాటకలోని పశ్చిమ కనుమల్లో ఏ రకమైన అడవులు ఉన్నాయి? – సతతహరిత అడవులు
2. రామకృష్ణ బీచ్ ఆంధ్రప్రదేశ్‌లోని ఏ నగరంలో ఉంది? – విశాఖపట్నం
3. లిబియా దేశంలోని ఎడారి ఏది? – సహారా ఎడారి
4. లిబియా దేశం ఏ ఖండంలోని ఉంది? – ఆఫ్రికా
5. సహారా ఎడారి గల ఖండం ఏది? – ఆఫ్రికా
6. ఒయాసిస్‌లు అంటే – ఎడారులలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలు.
7. పూర్తిగా మంచు చేత కప్పబడిన ఖండం ఏది? – అంటార్కిటికా
8. పటాలలో నగరాలు, పట్టణాలను దేనితో చూపిస్తాము? – బిందువు
9. పటాలలో సరిహద్దులు, నదులను దేనితో సూచిస్తాము? – రేఖల గుర్తులు
10. పర్వతాలు, పీఠభూములు, మైదానాలు వంటి వివిధ భూస్వరూపాలను చూపే పటాలు ఏవి? – భౌతిక పటాలు
11. నదులు, ఎడారులు వంటి వాటిని చూపే పటాలు ఏవి? – భౌతిక పటాలు
12. భూమి మీద ఎత్తును సముద్రమట్టం నుండి కొలుస్తారు. కారణం ఏమి? – ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో సముద్ర మట్టం దాదాపు సమానంగా ఉండటం
13. సమానమైన ఎత్తుగల ప్రాంతాలను కలుపుతూ గీచిన రేఖను ఏమని పిలుస్తారు? – కాంటూరు రేఖ లేదా సమతల రేఖ
14. కాంటూరు రేఖలకు సంబంధించిన వివరాలు –
    → భూస్వరూపాన్ని బట్టి కాంటూరు రేఖలు వంకర టింకరగా ఉండవచ్చు.
    → కాంటూరు రేఖలు ఒకదానినొకటి ఖండించుకోవు.
    → రెండు కాంటూరు రేఖల మధ్య దూరం ఆ భూమి స్వరూపంపై ఆధారపడి ఉంటుంది.
    → భూమి వాలు ఎక్కువగా ఉంటే కాంటూరు రేఖలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటాయి.
    → భూమి వాలు తక్కువగా ఉంటే కాంటూరు రేఖలు ఒకదానికొకటి దూరంగా ఉంటాయి.
15. రోడ్లు వేసేటప్పుడు, ఆనకట్టలు కట్టేటప్పుడు ఏ పటాలు ఉపయోగపడతాయి? – ఎత్తులను చూపే పటాలు
16. ఎత్తులను చూపే పటాలవల్ల ఉపయోగాలు –
    → భూమి ఉపరితల స్వభావాలను తెలుసుకోవచ్చు.
    → పర్వతాలు, లోయలు ఎక్కడ ఉన్నాయో తెలుకోవచ్చు.
17. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాంతాన్ని ఏయే నదులు విభజిస్తున్నాయి? – కృష్ణా, గోదావరి
18. రోడ్లు వేసేటప్పుడు, ఆనకట్టలు కట్టేటప్పుడు ఏ పటాలు బాగా ఉపయోగపడతాయి? – ఎత్తులను చూపే పటాలు
19. యమ్.యస్.ఎల్. అంటే – సరాసరి సముద్ర మట్టం / మీన్ సీ లెవల్
20. ప్రపంచంలోని సముద్ర మట్టాలన్నీ ఎందుకు సమానంగా ఉంటాయి? – ప్రపంచంలోని సముద్రాలన్నీ ఒకదానితో ఒకటి కలిసి ఉండుట
21. ఒక ప్రదేశం ఎత్తును కొలవడానికి ఆధారం ఏది? – సముద్ర మట్టం
22. భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు ఉన్నాయి? – 29
23. **పేజీ 3 లోని భారతదేశ పటంలోని వివిధ పట్టణాలను తెలియజేసి, ఒక పట్టణం నుండి మరో పట్టణానికి వెళ్ళాలంటే ఏ దిక్కుకు పోవాలో వివరించండి.**

# 2. వర్షం – నదులు (మొదటి భాగం)

1. భూమి ఉపరితలంపై జలభాగం (నీరు ఆవరించి ఉన్న భాగం) ఎంత శాతం? – 71%
2. భూమి ఉపరితలంపై భూభాగం ఎంత శాతం? – 29%
3. భరించలేని వేసవి కాలం ఏయే నెలలు? – ఏప్రిల్, మే, జూన్
4. నీరు ఆవిరై గాలిలోకి చేరే ప్రక్రియను ఏమని పిలుస్తారు? – భాష్పీభవనం
5. భాష్పీభవనం ఏ కాలంలో ఎక్కువగా జరుగుతుంది? – వేసవికాలం
6. నీరు ఆవిరవడం లేదా భాష్పీభవనం ఎప్పుడు ఎక్కువగా ఉంటుంది? – పగలు
7. భాష్పీభవనం ఎక్కువగా ఎక్కడ నుండి జరుగుతుంది? – సముద్రాలు

M.V.Reddy . 8978500780

8. భాష్పీభవనం ఏక్కడెక్కడ నుండి జరుగుతుంది? – భూమిపై నీరుండే అన్ని ప్రాంతాల నుండి, చెట్ల నుండి, మానవ శరీరం నుండి, నేల నుండి
9. ద్రవీభవనం అంటే – నీటి ఆవిరి తిరిగి నీరుగా మారటం.
10. చిన్న నీటి బిందువులు, దుమ్ము, పొగతో కలిసి ఇవి ఏర్పడతాయి. – మేఘాలు
11. మేఘాలు అంటే – గాలి పై భాగాన వేలాడుతున్న చిన్న నీటి బిందువుల సమాహం.
12. గాలిలోని తేమ వివిధ రూపాల్లో భూమి మీద పడటాన్ని ఏమని పిలుస్తారు? – అవపాతం
13. అవపాతం యొక్క వివిధ రూపాలు ఏవి? – మంచు, వర్షం, పొగ మంచు, తుషారం, వడగండ్లు
14. రోజులో ఏ సమయంలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది? – ఉదయాన
15. ఏ కాలంలో పొగమంచు ఎక్కువగా ఉంటుంది? – శీతాకాలం
16. వాతావరణంలో అదృశ్యంగా ఉన్న నీటియావిరిని ఏమని పిలుస్తారు? – ఆర్ద్రత
17. జల చక్రం యొక్క వివిధ దశలు ఏవి? – భాష్పీభవనం→ ద్రవీభవనం→ అవపాతం
18. వర్షపాతం అత్యధికంగా ఎక్కడ ఉంటుంది? – సముద్రాలు
19. హిందూ మహా సముద్రం (బంగాళాఖాత్, అరేబియా సముద్రం) నుండి వీస్తూ వర్షాన్నిచ్చే పవనాలను ఏమంటారు? – నైరుతి ఋతు పవనాలు
20. బంగాళాఖాతంలో ఏర్పడిన పవనాలు దేశంలోని ఏ ప్రాంతాలకు ఋతుపవనాలను తీసుకుపోతాయి? – పశ్చిమ బెంగాల్, ఢిల్లీ , లక్నో
21. అరేబియాసముద్రంలోని పవనాలు దేశంలోని ఏ ప్రాంతాలకు ఋతుపవనాలను తీసుకుపోతాయి? – బొంబాయి, హైదరాబాద్ , బెంగుళూరు
22. ఆంధ్రప్రదేశ్‌లో నైరుతి ఋతుపవనాలు ఏ నెలలో ప్రవేశిస్తాయి? – జూన్ మొదట్లో
23. నైరుతి ఋతుపవనాలు ఆంధ్రప్రదేశ్‌లో మొదటి ఏ జిల్లాలను చేరుతాయి? – చిత్తూరు, కర్నూలు
24. నైరుతి ఋతుపవనాలు రాయలసీమ జిల్లాలకు చాలా తక్కువ వర్షపాతాన్ని ఇవ్వడానికి గల కారణం – పవనాలు పశ్చిమ కనుమల్లో వర్షించిన తర్వాత రాయలసీమ ప్రాంతానికి చేరడం
25. మే నుండి అక్టోబర్ నెలల్లో ఎక్కడ తుఫానులు ఏర్పడి వర్షాన్ని ఇస్తాయి? – బంగాళాఖాతం
26. సుడి గాలులతో కూడిన వర్షాన్ని ఏమని అంటారు? – తుఫాను వర్షాలు
27. అక్టోబర్ తర్వాత బంగాళాఖాతం మీదుగా నైరుతి దిశగా వీచే పవనాలను ఏమని పిలుస్తారు? – ఈశాన్య ఋతుపవనాలు
28. ఈశాన్య ఋతుపవనాలు లేదా తిరోగమన ఋతుపవనాల కాలం ఏది? – అక్టోబర్ నుండి డిశెంబర్ మధ్య
29. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతంలో దేనివల్ల విస్తారంగా వర్షాలు కురుస్తాయి? – తుఫానులు
30. వర్షపాతం 100 సెం.మీ. కంటే ఎక్కువ ఉంటే అది – అధిక వర్షపాత ప్రాంతం
31. వర్షపాతం 60 నుంచి 99 సెం.మీ. మధ్య ఉంటే అది – మధ్య వర్షపాత ప్రాంతం
32. వర్షపాతం 60 సెం.మీ.కంటే తక్కువ ఉంటే అది – అల్ప వర్షపాత ప్రాంతం
33. ఒంగోలు, అనంతపురం, శ్రీకాకుళం, మచిలీపట్నం, రాజమండ్రి – పట్టణాలలో అత్యల్ప వర్షపాతం పొందే పట్టణం ఏది? – అనంతపురం
34. ఒంగోలు, అనంతపురం, శ్రీకాకుళం, మచిలీపట్నం, రాజమండ్రి – పట్టణాలలో అత్యధిక వర్షపాతం పొందే పట్టణం ఏది? – మచిలీపట్నం
35. వర్షపాతాన్ని ఏ పరికరంతో కొలుస్తారు? – వర్షమాపకం / రెయిన్ గేజ్
36. పెద్ద నదులలోకి ప్రవహించే సెలయేర్లను, వాగులను ఏమంటారు? – ఉపనదులు
37. నదులు తీసుకువచ్చిన చెత్త, ఒండ్రుమట్టి వంటివి నది అడుగు భాగానికి, అంచులకు చేరడంవల్ల ఏర్పడేవి – నదీమైదానాలు
38. డెల్టాలు ఎక్కడ ఏర్పడతాయి? – నదులు సముద్రంలో కసిసే చోట
39. ఆంధ్రప్రదేశ్‌లో విశాలమైన డెల్టాలను ఏ నదులు ఏర్పరిచాయి? – కృష్ణ, గోదావరి
40. కృష్ణ, గోదావరి నదులు ఎక్కడ పుట్టాయి? – పడమటి కనుమలు
41. వర్షాభావ పరిస్థితులుండే రాయలసీమ ప్రాంతంలో ప్రారంభమయ్యే నది ఏది? – పెన్నా నది
42. నదీ ప్రవాహ మార్గంలో చెట్లు ఉండటానికి, చెట్లు పెరగడానికి అవకాశం లేని భాగాన్ని ఏమని పిలుస్తారు? – వరద మైదానం
43. నదులకు వరదలు రాకుండా తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్య – పరివాహక ప్రాంతంలో చెట్లు, గడ్డి పెంచడం, భూమి కోతను నివారించడం
44. గంగా నది, దాని ఉపనదులకు జన్మస్థానం – హిమాలయాలు

M.V.Reddy. 8978500780

45. గంగానదికి వరదలు రావడానికి కారణాలు– పరీవాహక ప్రాంతంలోని అడవులను అధికంగా నరికివేయడం, నదిలోకి ఒండ్రు అధికంగా వచ్చి చేరి నది లోతు తగ్గిపోవడం
46. తరచూ వరదలు వస్తూ నదీ తీరం వెంట ఆస్తి, ప్రాణ నష్టం కలిగిస్తున్న నది – గంగానది
47. ఆంధ్రప్రదేశ్‌లో తుఫానులు ఎక్కువగా వచ్చే కాలం ఏది? – జూన్ నుండి డిశెంబర్ మధ్య నైరుతి ఋతుపవన కాలంలో
48. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధిక నష్టాన్ని కలిగించిన భయంకర తుఫాన్ ఏ సంవత్సరంలో వచ్చింది? – 1977
49. 1977లో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన భయంకర తుఫాన్ పేరు? – దివిసీమ ఉప్పెన
50. 1977లో ఆంధ్ర ప్రదేశ్‌లో వచ్చిన భయంకర తుఫాన్ వల్ల ఎంతమంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు? – 9941
51. ఆంధ్రప్రదేశ్‌లో 1977లో వచ్చిన భయంకరమైన తుఫాన్ వల్ల ఏ గ్రామంలో ఎక్కువ మంది మరణించారు? – దివి సీమ
52. 1977లో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన తుఫాన్‌వల్ల ఏ పట్టణంలో భవనం కూలిపోయి, దాని మీదకు ఎక్కిన సుమారు 100 మంది మరణించారు? – బాపట్ల
53. 2014లో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన తుఫాన్ పేరు – హుద్ హుద్ తుఫాన్
54. 2014లో వచ్చిన హుద్ హుద్ తుపాన్ వల్ల ఏ నగరం తీవ్రంగా నష్టపోయింది? – విశాఖపట్నం
55. పర్వతాల వద్ద సాధారణంగా ఎక్కడ అధిక వర్షాలు కురుస్తాయి? – పవన దిశలో ఉన్న పర్వత ప్రాంతాలలో
56. నది .......................... ద్వారా ప్రవహిస్తుంది. – నదీ లోయ
57. వరదలు సంభవించినప్పుడు నది మొత్తం నీటిలో నిండి ఉంటే లోతైన ప్రాంతాన్ని .......... అంటారు. – వరద మైదానం
58. **వరద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఉపాధ్యాయులు వివరించాలి.**

# 3. చెరువులు, భూగర్భజలాలు

1. చెరువుల నిర్మాణం మొదట ఏ కాలంలో జరిగినట్లు మనకు ఆధారాలు ఉన్నాయి? – బృహత్ శిలా యుగం
2. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో ఏ రాజులు వేలాది చెరువులను నిర్మించారు? – కాకతీయులు, విజయనగర రాజులు
3. పూర్వకాలంలో చెరువులను నిర్మించినవారు? – రాజులు, సైన్యాధ్యక్షులు, నాయకులు, గ్రామ ప్రజలు
4. చెరువులలోని నీటి సక్రమ వినియోగానికి నియమించబడిన వ్యక్తి – నీరు కట్టే మనిషి లేదా నీరటి
5. చెరువుల వల్ల ఉపయోగాలు –
   → ప్రజల, పశువుల త్రాగునీటి అవసరాలను తీరుస్తాయి.
   → దగ్గరలోని బావులలో నీటి మట్టం పెరగడానికి ఉపయోగపడతాయి.
   → వాన నీటి ప్రవాహాన్ని అదుపు చేయడం, భూమి కోతను నివారించడం
   → చెరువులలోని పూడిక మట్టిని పంటపొలాలకు ఎరువుగా ఉపయోగించవచ్చు.
6. చెరువులు ఏ ఒక్కరి సొంతం కాదు. అది గ్రామస్థులందరి ఉమ్మడి ఆస్తి.
7. చెరువులు కనుమరుగవడానికి కారణాలు– 1.చెరువులలోకి పూడిక అధికంగా చేరడం, 2. చెరువు భూమి ఆక్రమణలకు గురి కావడం
8. భూమి లోపల ఇసుక, రాళ్లు, రాతి పొరల మధ్యకు చేరిన వర్షపు నీటిని భూగర్భ జలం అంటారు.
9. పగుళ్లు, సన్నని రంధ్రాలు కలిగి ఉండి నీటిని తమగుండా పోనిచ్చే రాతి పొరను మృదువైన రాతి పొర అంటారు.
10. రంధ్రాలు లేకుండా నీటిని తమ గుండా పోనివ్వని రాతి పొరను గట్టి రాతి పొర అంటారు.
11. మన రాష్ట్రంలో గట్టి రాతి పొరలు ఎవి? – ఇసుక రాయి, సున్నపురాయి
12. ఇసుక రాతి పొరలు ఎక్కువగా ఏ జిల్లాలో ఉన్నాయి? – ప్రకాశం జిల్లా
13. సున్నపు రాయి పొరలు ఎక్కువగా ఏ జిల్లాలో ఉన్నాయి? – కడప జిల్లా
14. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని భూమి లోపల భాగ్‌లో ఎక్కువగా గ్రానైట్ రాయి పొరలు ఉన్నాయి.
15. భూమిలోని రాతి పొరలమధ్య చేరిన నీటి నిల్వ ఉండే చోటును జలస్తరం (అక్విఫైర్) అంటారు.
16. భూమిలోపల భూగర్భజలం దొరికే లోతును భూగర్భ జలమట్టం లేదా వాటర్ టేబుల్ అంటారు.
17. గోదావరి, కృష్ణా వంటి నదుల పరీవాహక ప్రాంతంలో 5 లేదా 7 మీటర్లు లోతులో నీరు పుష్కలంగా లభిస్తుంది.
18. భూగర్భ జలాలు పెంచడానికి లేదా తిరిగి నింపడానికి సహాయపడే కార్యక్రమాలు –
   → వాననీటి ప్రవాహ మార్గంలో గడ్డిని, మొక్కలను పెంచడం.
   → నీటి ప్రవాహాలకు అడ్డంగా ఆనకట్టలు, చెక్‌డ్యామ్‌లు నిర్మించడం
19. భూగర్భ జలాలు తగ్గడానికి ప్రధాన కారణం – భూమిలోపలికి చేరుతున్న నీటి కంటే ఎక్కువ నీటిని తోడి వాడుకోవడం
20. వాటర్ షెడ్ అభివృద్ధి పథకాల యొక్క ఉద్దేశ్యం ఏమి? – భూగర్భ జలాల నిల్వలు పెంచడం

M.V.Reddy.

21. వాటర్ షెడ్ కార్యక్రమం ద్వారా ఏయే పనులు చేపడతారు? – కొండవాలులలో చెట్లు పెంచడం, గడ్డి పెంచడం, చిన్న కట్టలు కట్టడం
22. భూగర్భ జలాలలో ఒక చోట ఉప్పగా మరోచోట తియ్యగా ఉండటానికి కారణం ఏమి? – ఖనిజాలు కరిగి ఉండటం
23. ఖనిజ లవణాలు ఎక్కువగా ఉన్న నీరు త్రాగడంవల్ల ఏ వ్యాధులు వస్తాయి? – ఎముకుల సంబంధిత వ్యాధులు
24. ఫ్లోరోసిస్ వ్యాధి వల్ల శరీరంలో ఏ భాగాలు దెబ్బతింటాయి? – ఎముకలు మరియు దంతాలు
25. నీరు పీఠభూముల నుండి మైదానాలకు ప్రవహిస్తుంది.
26. నీరు ఎక్కువగా ఎక్కడ ఇంకుతుంది? – చెట్లు, గడ్డిగల ప్రాంతంలో
27. భూగర్భజలాలను పెంచడానికి ఏయే చర్యలు తీసుకోవాలి? – కొండవాలుల్లో చెట్లు మరియు గడ్డిని పెంచాలి. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయాలి. చెక్‌డ్యామ్‌లు నిర్మించాలి.

## 4. మహాసముద్రాలు – చేపలు పట్టడం

1. గ్రహాలలో నీరు సమృద్ధిగా గల ఒకే ఒక గ్రహం భూమి.
2. జలయుత గ్రహం అని దేనికి పేరు? – భూమి
3. భూమి ఉపరితలంలో సముద్రాలు, మహా సముద్రాలతో ఉన్న భాగం లేదా జలభాగం – 71%
4. భూమిపైన ఉప్పునీరు విస్తరించి ఉన్న భాగాలను ఏమని పిలుస్తారు? – సముద్రం
5. ఖండాలతో విభజించి ఉన్న పెద్ద పెద్ద జలభాగాలను ఏమని పిలుస్తారు? – మహాసముద్రాలు
6. భూమి ఉపరితలంలో లాగే సముద్ర ఉపరితలంపై కూడ పర్వతాలు, పీఠభూములు, మైదానాలు ఉంటాయి.
7. మహా సముద్రాలలో ఎక్కువ భాగం, సముద్రమట్టానికి 3 నుండి 6 కి.మీ. లోతు ఉంటుంది.
8. సముద్రాలలో తక్కువ లోతు ఉన్న ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – ఖండతీరపు అంచు
9. సముద్రంలో బాగా లోతుగా ఉండే ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – అగాధం
10. మహాసముద్రాలలోని నీరు ఎప్పుడూ నిశ్చలంగా ఉండదు. వాటిలో వివిధ రకాల కదలికలు ఉంటాయి.
11. సముద్ర చలనాలు మూడు రకాలు. అవి –తరంగాలు, ప్రవాహాలు, పోటుపాటులు
12. సముద్ర నీటిమట్టంపై ఏర్పడే హెచ్చు, తగ్గులను ఏమని పిలుస్తారు? –తరంగాలు
13. తరంగాలు ఏర్పడటానికి కారణాలు – సముద్ర ఉపరితలంపై బలమైన గాలులు వీయడం
14. సముద్ర ఉపరితలం ఒక ప్రాంతం నుండి మరో ప్రాంతానికి కదిలే నీటి ప్రవాహాలను ఏమంటారు? – సముద్ర ప్రవాహాలు
15. సముద్ర ప్రవాహాలు నిరంతరం ఒక నిర్దిష్ట దిక్కుకు ప్రవహిస్తుంటాయి.
16. ఉష్ణ సముద్ర ప్రవాహాలు ఎక్కడ నుండి ఎక్కడకు ప్రవహిస్తాయి? – భూమధ్యరేఖా ప్రాంతం నుండి ధ్రువాలవైపు
17. శీతల సముద్ర ప్రవాహాలు ఎక్కడ నుండి ఎక్కడకు ప్రవహిస్తాయి? – ధ్రువాల వైపు నుండి భూమధ్యరేఖా ప్రాంతంవైపు
18. సముద్ర ప్రవాహాలు ఏర్పడటానికి కారణాలు – ప్రపంచ పవనాలు, సముద్ర జల ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం మరియు లవణీతల వ్యత్యాసం
19. సముద్రంలో ప్రతి దినం నీటిమట్టం లయబద్ధంగా పెరగడాన్ని, తగ్గడాన్ని ఏమంటారు? – పాటుపోట్లు
20. పోటు పాటుల ఏవరికి ప్రయోజనకరం? – మత్స్యకారులకు
21. సముద్రజలం ఎల్లప్పుడూ ఉప్పగా ఉంటుంది.
22. అంతర్జాతీయ వ్యాపారానికి సహజ రహదారులుగా ఏవి? – సముద్రాలు
23. ఆంధ్రప్రదేశ్‌కు తూర్పున ఏ సముద్రం ఉంది? – బంగాళాఖాతం
24. ఆంధ్రప్రదేశ్ తీరరేఖ కలిగి ఉన్న జిల్లాలు ఏవి? –నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం
25. ఆంధ్రప్రదేశ్ తీర మైదానంలోని మత్స్యకారుల గ్రామం ఏది? – భావనపాడు
26. మత్స్యకారుల గ్రామమైన భావనపాడు ఏ జిల్లాలో ఉంది? – కృష్ణా జిల్లా
27. మత్సకారులు తయారు చేసుకునే నాటు పడవ – కర్రతెప్ప
28. మత్సకారుల భార్యలు చిన్న చిన్న పట్టాలకు చేపలను తీసుకువెళ్లి అమ్ముతుంటారు. వారిని బేరకత్తెలు అంటారు.
29. మత్సకారుల టూల్‌కిట్‌లో ఉండే పరికరాలు – నూలు కండె, కర్రబద్దె, నూలు కర్రలు
30. బావనపాడులోని మత్స్యకారులు ఎక్కడ నుండి వలలను కొనుగోలు చేస్తారు? – ఒడిషాలోని బరంపూర్ నుండి
31. భవనపాడులోని ఒండ్రునేలల్లో ప్రధానంగా పండే పంట – వరి
32. ఏ నది కాలువ భావనపాడు గ్రామ పొలాలకు నీరు అందిస్తుంది? – వంశధార నది కాలువ

33. భావనపాడు ప్రజలు పూజించే దేవతలు – గంగమ్మ, గౌరి, శివుడు
34. భావన పాడు ప్రజల ప్రధాన పండుగ – గౌరీ పూర్ణిమ
35. మత్స్యకారుల కుల పెద్దను ఏమని పిలుస్తారు? – పిల్లాస్
36. మత్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు –
    - ✓ మర పడవలు, వలలు కొనుక్కోవడానికి తగినంత డబ్బు లేకపోవడం
    - ✓ మార్కెట్‌లో మధ్యవర్తులపై ఆధారపడటం.

## 5. యూరప్

1. పారిశ్రామిక విప్లవం మొదటగా ఏ ఖండంలో సంభవించింది? – యూరప్
2. యూరప్‌కు ఉత్తరాన ఏ సముద్రం ఉంది? – ఆర్కిటిక్ సముద్రం
3. యూరప్‌కు పశ్చిమాన ఏ సముద్రం ఉంది? – అట్లాంటిక్ సముద్రం
4. యూరప్‌కు దక్షిణాన ఏ సముద్రం ఉంది? – మధ్యధరా సముద్రం
5. దాదాపు సంవత్సర కాలమంతా ఏ సముద్రం గడ్డ కట్టుకుని ఉంటుంది? – ఆర్కిటిక్ సముద్రం
6. యూరప్‌ను, ఉత్తర అమెరికాను ఏ సముద్రం వేరు చేస్తుంది? – అట్లాంటిక్ సముద్రం
7. యూరప్‌ను, ఆఫ్రికాను ఏ సముద్రం వేరు చేస్తుంది? – మధ్యధరా సముద్రం
8. మధ్యధరా సముద్రానికి ఉత్తరాన ఏ ఖండం ఉంది? – యూరప్
9. మధ్యదరా సముద్రానికి దక్షిణాన ఏ ఖండం ఉంది? – ఆఫ్రికా
10. యూరప్‌కు దక్షిణాన, ఆఫ్రికాకు ఉత్తరాన ఉన్న సముద్రం ఏది? – మధ్యధరా సముద్రం
11. యూరప్‌కు తూర్పున ఏ పర్వతాలు ఉన్నాయ? – యూరల్ పర్వతాలు
12. యూరల్ పర్వతాలకు తూర్పున ఏ ఖండం ఉంది? – ఆసియా
13. యూరల్ పర్వతాలకు పశ్చిమాన ఏ ఖండం ఉంది? – యూరప్
14. ఆసియా, యూరప్‌లు కలిసి ఉన్న ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – యూరేషియా
15. యూరప్‌లో ఏ పర్వతాలు ఉన్నాయి? అవి ఏయే దేశాలలో ఉన్నాయి?

| పర్వతాలు | అవి ఏయే దేశాలలో ఉన్నాయి? |
|---|---|
| కెలడోనియా పర్వతాలు | నార్వే, స్వీడన్, గ్రేట్ బ్రిటన్ |
| వాస్‌జెస్ పర్వతాలు | ఫ్రాన్స్ |
| యూరల్ పర్వతాలు | జర్మనీ |
| ఆల్ఫ్స్ పర్వతాలు | దక్షిణ యూరప్ |
| పైరినీస్ పర్వతాలు | స్పెయిన్ |
| అపెనీస్ పర్వతాలు | ఇటలీ |
| డినారిక్ ఆల్ఫ్స్ పర్వతాలు | బాల్కన్ ద్వీపకల్పం |
| కాకసస్ పర్వతాలు | రష్యా |

16. ఆల్ఫ్స్ పర్వతాల నుండి ప్రారంభమయ్యే నదులు ఏవి? – పో నది, డాన్యూబ్
17. హంగరీ దేశ రాజధాని – బుడాపెస్ట్
18. బుడాపెస్ట్ నగరం ఏ నది ఒడ్డున ఉంది? – డాన్యూబ్ నది
19. తూర్పు ఐరోపా సరిహద్దులో ఏ పర్వతాలు ఉన్నాయి? – యూరల్ పర్వతాలు
20. నార్వే, స్వీడన్‌లలో విస్తరించిన పర్వతాలు ఏవి? – స్కాండినేవియన్ పర్వతాలు
21. కాస్పియన్ సముద్రానికి, నల్ల సముద్రానికి మధ్య గల పర్వతాలు ఏవి? – కాకసస్ పర్వతాలు
22. ఐరోపాలోని ప్రధానమైన నదులు ఏవి? – ఓల్గా నది, డాన్యూబ్ నది, రైన్ నది, థేమ్స్, పోనది
23. ఐరోపాలో అత్యంత పొడవైన నది ఏది? – వోల్గా నది
24. వోల్గా నది ఏ సముద్రంలో కలుస్తున్నది? – కాస్పియన్ సముద్రం
25. ఒక పెద్ద సరస్సులాంటి సముద్రం ఏది? –కాస్పియన్ సముద్రం
26. ఐరోపాలో అంతర్జాతీయ నది అని దేనికి పేరు? – డాన్యూబ్ నది

M.V Reddy . 9785000780

27. నల్ల సముద్రం చుట్టూ ఏయే దేశాలు ఉన్నాయి? – బల్గేరియా, రుమేనియా, ఉక్రేయిన్, రష్యా, టర్కీ, మాల్టోవా

28. **యూరప్‌లోని నదులు, అవి కలిసే సముద్రాలు పట్టిక –**

| నదులు | కలిసే సముద్రం | నదులు | కలిసే సముద్రం |
|---|---|---|---|
| 1. సెయిన్ నది | అట్లాంటిక్ సముద్రం | 6. విస్తులా నది | బాల్టిక్ సముద్రం |
| 2. రైన్ నది | ఉత్తర సముద్రం | 7. వోల్గా నది | కాస్పియన్ సముద్రం |
| 3. ఓడర్ నది | బాల్టిక్ సముద్రం | 8. నైపర్ నది | నల్ల సముద్రం |
| 4. పో నది | ఎడ్రియాటిక్ సముద్రం | 9. డాన్ నది | నల్ల సముద్రం |
| 5. డాన్యూబ్ నది | నల్ల సముద్రం | 10. వినా నది | బాల్టిక్ సముద్రం |

29. అన్ని వైపులా నీటిచే ఆవరించపడి ఉన్న భూభాగాన్ని ఏమంటారు? – ద్వీపం
30. మూడువైపులా నీటిచే ఆవరింపబడిన భూభాగాన్ని ఏమంటారు? – ద్వీపకల్పం
31. భూభాగంలోకి చొచ్చుకుని వచ్చిన సముద్రభాగాన్ని ఏమంటారు? – గల్ఫ్
32. సముద్రంలోకి చొచ్చుకుని వచ్చిన భూభాగం కొనను ఏమంటారు? – అగ్రము
33. యూరప్‌లోని ద్వీపకల్ప దేశాలు ఏవి? – యు.కె., ఐస్‌లాండ్, సైప్రస్, ఐర్లాండ్, ఇటలీ, గ్రీస్, స్పెయిన్
34. స్కాండినేవియా ద్వీపకల్పంలోని దేశాలు ఏవి? – నార్వే, స్వీడన్, డెన్మార్క్
35. నాలుగు వైపులా నీరు ఉండే భూభాగాన్ని ఏమని పిలుస్తారు? – ద్వీపం
36. యూరప్‌లో ద్వీపకల్ప దేశాలు – గ్రేట్ బ్రిటన్, ఐస్‌లాండ్, ఐర్లండ్
37. యూరప్ ఖండం ఏ మండలంలో ఉంది? – సమశీతోష్ణ మండలం
38. ఐరోపా శీతోష్ణస్థితిని ప్రభావితం చేసే అంశాలు – 1. పశ్చిమ పవనాలు 2. కవోష్ణ అట్లాంటిక్ మహా సముద్ర ప్రవాహం
39. అట్లాంటిక్ మహాసముద్ర కవోష్ణ ప్రవాహాలను అమెరికాలో ఏమని పిలుస్తారు? – గల్ఫ్ స్ట్రీమ్
40. అట్లాంటిక్ మహాసముద్ర కవోష్ణ ప్రవాహాలను ఐరోపాలో ఏమని పిలుస్తారు? – ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్
41. దక్షిణ యూరప్‌లో ఏ రకమైన శీతోష్ణస్థితి ఉంది? – మధ్యధరా ప్రాంత శీతోష్ణస్థితి
42. మధ్యధరా శీతోష్ణస్థితి గల దేశాలు ఏవి? – ఇటలీ, పోర్చుగల్, స్పెయిన్, ఆస్ట్రియా, హంగేరి, రమేనియా
43. మధ్యధరా శీతోష్ణస్థితి యొక్క ముఖ్య లక్షణం – శీతాకాలంలో వర్షాలు
44. మధ్యధరా శీతోష్ణస్థితి ఏ రకమైన వ్యవసాయానికి అనుకూలం? – పండ్ల తోటలు
45. యూరప్‌లో పండ్ల తోటల వ్యవసాయానికి ఏ ప్రాంతం ప్రసిద్ధి? – పశ్చిమ యూరప్
46. యూరప్ శీతోష్ణస్థితిపై ప్రభావం చూపే పశ్చిమ పవనాలు ఏ సముద్రం నుండి వీస్తాయి? – అట్లాంటిక్ మహా సముద్రం
47. యూరప్ పైకి పశ్చిమ పవనాలు ఏ దిశ నుండి వీస్తాయి? – నైరుతి నుండి ఈశాన్యం
48. యూరప్‌లో సంవత్సరమంతా చిరుజల్లులు కురిసే ప్రాంతం – పశ్చిమ యూరప్
49. మన దేశంలోని ప్రజలు చిరుజల్లుల కోసం ఎదురు చూస్తే, పశ్చిమ యూరప్ ప్రజలు దేనికోసం ఎదురు చూస్తారు? – కాంతి వంతమైన ఎండకోసం ఎదురు చూస్తారు.
50. బ్రిటన్‌కు సమీపంలోని డాగర్ బ్యాంక్ దేనికి ప్రసిద్ధి? – మత్స్య పరిశ్రమ
51. ఐరోపా ప్రజలకు ప్రధాన ఆహారం చేపలు.
52. యూరప్‌లోని ప్రధాన పరిశ్రమ – చేపల వేట
53. యూరప్‌లో చేపలు పట్టుటకు ప్రధానమైన ప్రాంతం – డాగర్ బ్యాంక్
54. డాగర్ బ్యాంక్ ద్వారా ఏ దేశాలు ప్రయోజనం పొందుతున్నాయి? – జర్మనీ, డెన్మార్క్, నెదర్‌లాండ్
55. యూరప్‌లో చలికాలం ఎప్పటి నుండి ఎప్పటి వరకు? – నవంబర్ నుండి ఫిబ్రవరి వరకు
56. యూరప్ దేశాలలో చలికాలంలో సూర్యుడు ఎన్ని గంటలకు ఉదయిస్తాడు? – ఉదయం 9 లేదా 10 గంటలకు
57. యూరప్ దేశాలలో చలికాలంలో సూర్యుడు ఎన్ని గంటలకు అస్తమిస్తాడు? – సాయంత్రం 4 గంటలకు
58. ఫ్రాన్స్ దేశంలోని చెట్లు ఏ కాలంలో తమ ఆకులను రాలుస్తాయి? – చలికాలంలో
59. యూరప్‌లో వసంతకాలం ఎప్పుడు ప్రారంభమౌతుంది? – మార్చి
60. చెట్లు ఆకులను చిగురించే కాలం ఏది? – వసంతకాలం
61. యూరప్‌లో వేసవికాలం ఎప్పుడు? – జూన్ నుండి ఆగస్టు వరకు
62. యూరప్‌లో వేసవికాలంలో సూర్యోదయం ఎన్ని గంటలకు అవుతుంది? – ఉదయం 4 గంటలకు

63. యూరప్‌లో వేసవికాలంలో సూర్యాస్తమయం ఎన్ని గంటలకు అవుతుంది? - రాత్రి 8 గంటలకు
64. అర్థరాత్రి సూర్యుడు ఉండే దేశాలు అని ఏ దేశాలను పిలుస్తారు? - నార్వే, స్వీడన్
65. యూరప్‌లో వ్యవసాయానికి అనుకూలమైన కాలం - వేసవి కాలం
66. సముద్ర జలాలను భూభాగంలోకి రాకుండా గోడలు కట్టి వ్యవసాయ చేయడాన్ని ఏమని పిలుస్తారు? - పోల్డర్ వ్యవసాయం
67. పోల్డర్ వ్యవసాయం ఏ యూరప్ దేశంలో చేస్తున్నారు? - హాలెండ్
68. యూరప్‌లో పండే ప్రధానమైన ఆహార పంట - గోధుమ.
69. యూరప్‌లో ఏ దుంపల నుండి పంచదార తయారు చేస్తారు? - బీట్ దుంపలు
70. యూరప్ వ్యాపారస్తులు, నావికులు భారతదేశానికి కొత్త మార్గాలు అన్వేషించడానికి కారణం - మధ్యధరా సముద్రం ద్వారా భారతదేశానికి వచ్చే మార్గాన్ని మూసేయడం
71. క్రిస్టోఫర్ కొలంబస్ ఏ దేశానికి చెందిన నావికుడు? - ఇటలీ
72. అట్లాంటిక్ సముద్రం మీద మూడు నెలల ప్రయాణం తర్వాత కొలంబస్ భారతదేశాన్ని చేరారని భావించాడు. కానీ అతను వాస్తవంగా ఎక్కడకు చేరాడు? - వెస్ట్ ఇండీస్
73. 1492 లో అట్లాంటిక్ సముద్రం గుండా ప్రయాణించిన కొలంబస్ మొదటగా చేరుకున్న దీవులు - వెస్ట్ ఇండీస్
74. అమెరికా ఖండాన్ని కనిపెట్టిన నావికుడు - కొలంబస్
75. ఏ ఖండం వారు అమెరికా వెళ్లి అక్కడి స్థానికులపై ఆధిపత్యం సాధించి స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు? - యూరప్
76. నైరుతి ఐరోపా నుండి అమెరికా తూర్పు తీరానికి వీచే పవనాలు ఏవి? - వ్యాపార పవనాలు
77. యూరప్ నుండి అమెరికా వెళ్లడానికి నావికులకు ఏ పవనాలు ఉపయోగపడతాయి? - వ్యాపార పవనాలు
78. 1750 ప్రాంతంలో పారిశ్రామిక విప్లవం ఏ దేశంలో మొదటగా ప్రారంభమైంది? - ఇంగ్లండు
79. డచ్ అని ఏ దేశాన్ని పిలుస్తారు? - హాలెండ్ లేదా నెదర్లాండ్
80. ఓడరేవులను ఎక్కడ నిర్మిస్తారు? - లోతైన సముద్రపు భాగంలో, అఖాతాలలో

## 6. ఆఫ్రికా

1. ఆఫ్రికా భారతదేశానికి ఏ దిక్కున ఉంది? - పశ్చిమ
2. భారతదేశానికి పశ్చిమాన గల ఒక పెద్ద ఖండం ఏది? - ఆఫ్రికా
3. పెద్ద ఎడారులు, దట్టమైన అడవులు, వెడల్పైన నదులు, లెక్కలేనన్ని పెద్ద సరస్సులు ఏ ఖండంలో ఉన్నాయి? - ఆఫ్రికా
4. ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం, వజ్రాల గనులు గల ఖండం ఏది? - ఆఫ్రికా
5. మానవ సంతతికి పుట్టినిల్లుగా పిలువబడే ఖండం ఏది? - ఆఫ్రికా
6. మానవ సంతతి మొదటగా ఏ ఖండంలో ఆవిర్భవించింది? - ఆఫ్రికా
7. ఉత్తర భాగం వెడల్పుగా ఉండి, దక్షిణ భాగం సన్నగా ఉండే ఖండం ఏది? - ఆఫ్రికా
8. భూమధ్యరేఖా ప్రాంతపు అడవులు ఉన్న దేశం ఏది? - ఉగాండా
9. ఆఫ్రికాలోని గడ్డి భూములను ఏమని పిలుస్తారు? - సవన్నాలు
10. సవన్నా గడ్డి భూములు గల ఆఫ్రికా దేశం ఏది? - కెన్యా
11. కైరో నగరం ఏ నది ఒడ్డున కలదు? - నైలునది
12. ఆఫ్రికాకు ఉత్తరాన గల సముద్రం ఏది? - మధ్యదరా సముద్రం
13. ఆఫ్రికాకు పశ్చిమాన ఏ సముద్రం ఉంది? - అట్లాంటిక్ మహా సముద్రం
14. ఆఫ్రికాకు తూర్పున గల సముద్రం ఏది? - హిందూ మహాసముద్రం
15. ఆఫ్రికాకు ఉత్తరాన గల ఖండం ఏది? - ఐరోపా ఖండం
16. ఇరుకైన తీరమైదానాలు గల ఖండం ఏది? - ఆఫ్రికా
17. ఆఫ్రికాను, ఆసియాను వేరు చేస్తున్న సమద్రం ఏది? - ఎర్ర సముద్రం
18. ఆఫ్రికాను, ఐరోపాను వేరు చేస్తున్న సముద్రం ఏది? - మధ్యదరా సముద్రం
19. ఆఫ్రికాకు తూర్పున ఏ ఖండం ఏది? - ఆసియా
20. ఆఫ్రికాకు ఉత్తరాన ఏ ఖండం ఉంది? - యూరప్
21. ఆఫ్రికా ఖండం గుండా ఏయే రేఖలు పోతున్నాయి? - కర్కట రేఖ, మకరరేఖ, భూమధ్యరేఖ
22. కర్కటరేఖ, మకర రేఖ, భూమధ్యరేఖ - ఈ మూడు రేఖలు ఏ ఖండం గుండా పోతున్నాయి? - ఆఫ్రికా
23. ఆఫ్రికా మధ్య భాగం గుండా పోతున్న రేఖ ఏది? - భూమధ్యరేఖ

24. ఆఫ్రికా ఉత్తర భాగం గుండా ఏ రేఖ పోతున్నది? – కర్కట రేఖ
25. ఆఫ్రికా దక్షిణ భాగం గుండా ఏ రేఖ పోతున్నది? – మకరరేఖ
26. విస్తారమైన పీఠభూమిగా పిలువబడే ఖండం ఏది? – ఆఫ్రికా
27. ఆఫ్రికాలో అత్యంత ఎత్తైన పర్వత శిఖరం ఏది? – కిలిమంజారో
28. కిలిమంజారో పర్వత శిఖరం ఏ దేశంలో కలదు? – టాంజానియా
29. ఆఫ్రికా ఉత్తరాన ఏ పర్వతాలు ఉన్నాయి? – అట్లాస్ పర్వతాలు
30. నైలు నది ఎక్కడ నుండి ప్రారంభమవుతుంది? – విక్టోరియా సరస్సు
31. నైలు నది ఏ సముద్రంలో కలుస్తుంది? – మధ్యధరా సముద్రం
32. ఈజిప్టు దేశంలో ప్రవహించే ముఖ్యమైన నది ఏది? – నైలు నది
33. ఈజిప్టులో నాగరికతకు దోహదం చేసిన నది ఏది? – నైలు నది
34. ఆఫ్రికాలోని ప్రధానమైన సరస్సులు ఏవి? – విక్టోరియా, టాంగాన్యాకా, న్యాస
35. ఆఫ్రికాలోని సరస్సులన్నిటిలో పెద్దది ఏది? – విక్టోరియా
36. ప్రపంచంలో పరిశుభ్రమైన నీరు లభించే పెద్ద సరస్సు – విక్టోరియా సరస్సు
37. ఆఫ్రికా ఉత్తర భాగంలో ఉన్న విశాలమైన ఎడారి ఏది? – సహారా ఎడారి
38. సహారా ఎడారి గుండా ప్రవహించే నది ఏది? – నైలు నది
39. ఆఫ్రికా దక్షిణ భాగంలో గల ఎడారి ఏది? – కలహారి
40. ఆఫ్రికాలోని నదులు – అవి ప్రవహించే దేశాలు – కలిసే సముద్రాలు

| నది | ఏ దేశం గుండా ప్రవహిస్తుంది? | సముద్రం |
|---|---|---|
| 1. నైలు నది | ఈజిప్టు | మధ్యధరా సముద్రం |
| 2. నైజర్ నది | గినియా | గినియా తీరం |
| 3. కాంగో నది | జైరి | అట్లాంటిక్ మహా సముద్రం |
| 4. జాంబేజి నది | జాంబియా | హిందూ మహాసముద్రం (మొజాంబిక్ ఛానల్ ) |

41. భూమధ్యరేఖ ఏయే ఖండాల ద్వారా పోతున్నది? –ఉత్తర అమెరికా, ఆఫ్రికా, ఆసియా
42. కర్కట, మకర రేఖల మధ్య ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు? – ఉష్ణ మండలం లేదా అయనరేఖా మండలం
43. ఆఫ్రికాలో కర్కటరేఖకు ఉత్తరాన, మకరరేఖకు దక్షిణాన గల శీతోష్ణస్థితి – శీతోష్ణస్థితి
44. ఆఫ్రికా ఖండం యొక్క దక్షిణ అగ్రము లేదా కొనభాగాన్ని ఏమని పిలుస్తారు? – కేప్ ఆప్ గుడ్ హోప్
45. 1498లో ఆఫ్రికా దక్షిణ అగ్రం ద్వారా భారతదేశం చేరుకున్న పోర్చుగీసు నావికుడు ఎవరు? – వాస్కోడా గామా
46. భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్న పోర్చుగీసు నావికుడు ఎవరు? – వాస్కోడాగామా
47. వాస్కోడాగామా ఏ దేశానికి చెందిన నావికుడు? – పోర్చుగల్
48. అమెరికాలోని బానిసలను స్వేచ్ఛా పౌరులుగా ఏ సంవత్సరంలో ప్రకటించారు? – 1860
49. 1913ల స్వతంత్రంగా ఉన్న ఆఫ్రికా దేశం ఏది? – ఇథియోపియా
50. ఆఫ్రికాలో బంగారం మరియు వజ్రాల గనులు ఏ దేశంలో ఎక్కువగా ఉన్నాయి? – దక్షిణ ఆఫ్రికా
51. ఆఫ్రికాలో విలువ కట్టలేని రాగి గనులు ఏ దేశాలలో ఉన్నాయి? – జాంబియా, జింబాబ్వే
52. నైజీరియా ఎవరి వలస రాజ్యంగా ఉండేది? – బ్రిటన్
53. నైజీరియాలో పండే ముఖ్యమైన పంట ఏది? – కోకో
54. చాక్లెట్‌ల తయారీలో ఏ పంటను ఉపయోగిస్తారు? – కోకో
55. నైజీరియా ముఖ్య ఎగుమతులు ఏవి? – కోకో, రబ్బరు, పామ్ ఆయిల్
56. నైజీరియాకు ఏ సంవత్సరంలో స్వాతంత్ర్యం వచ్చింది? – 1960
57. నైజీరియాలో లభించే ముఖ్యమైన ఖనిజం ఏది? – ఖనిజ తైలం లేదా పెట్రోలియం
58. నైజీరియాలోని చమురు శుద్ధి కర్మాగారాలు ఏ దేశ ఆధీనంలో ఉన్నాయి? – డచ్ / హాలండ్
59. నైజీరియాలో చమురు శుద్ధి కర్మాగారాలు ఎక్కడ ఉన్నాయి? – హర్‌కోర్ట్, వారిపోర్ట్
60. నైజీరియాలో చమురు శుద్ధి కర్మాగారాల వల్ల ఏర్పడుతున్న సమస్య – పర్యావరణ పరిరక్షణ
61. యూరప్ నుండి ఆఫ్రికాలోని ఉత్తరభాగాన్ని చేరుకోవాలంటే మార్గమధ్యమంలో ఏ సముద్రం దాటాలి? – మధ్యధరా సముద్రం

M.V.Reddy. 8978500780

62. సవన్నా గడ్డి భూములలోని ముఖ్య వృక్ష సంపద – అతి పొడవైన గడ్డి
63. ఏనుగు కూడ కనిపించనంత దట్టమైన గడ్డి ఏ గడ్డిభూములలో ఉంది? – సవన్నాలు
64. ఆఫ్రికాలో భూమధ్యరేఖా ప్రాంత అడవులున్న దేశాలు ఏవి? – కాంగో, జైరీ
65. ఆఫ్రికా ఉత్తరాన ఏ పర్వతాలు ఉన్నాయి? – అట్లాస్ పర్వతాలు
66. ఆఫ్రికాలో అతి పెద్ద దేశం ఏది? – సుడాన్
67. అట్లాంటిక్ సముద్రంలో కలిసే ఆఫ్రికా నదులు ఏవి? – నైగర్, జైరీ

# 7. చేతివృత్తులు, చేనేత వస్త్రాలు

1. ఎరుకుల జాతికి చెందిన స్త్రీలు వారసత్వంగా చేసే వృత్తి ఏది? – సోది చెప్పడం
2. ఎరుకుల తెగవారి భాషలో ఏయే భాషల పదాలు ఉంటాయి? – తెలుగు, కన్నడం, తమిళం
3. ఆంధ్రప్రదేశ్‌లో చేనేత పరిశ్రమకు ప్రసిద్ధిచెందిన ప్రాంతం ఏది? – ధర్మవరం
4. ధర్మవరం ఏ జిల్లాలో ఉంది? – అనంతపురం
5. ధర్మవరంలోని నేతపనివారు ఏ పద్ధతిలో చీరలు నేస్తారు? – పేకదారాలకు లోముడి వేయడం
6. పట్టు దారాలను పడుగుకు, పేకకు అనువుగా అమర్చడాన్ని స్థానికంగా ఏమని పిలుస్తారు? – సప్పూరి
7. పట్టు దారాలకు రంగు అద్దడాన్ని ఏమని పిలుస్తారు? – టై అండ్ డై
8. అట్టముక్కలపై కంప్యూటర్ ద్వారా వేసిన చీరల డిజైన్‌లను ఏమని పిలుస్తారు? – జా కార్డులు
9. బట్టల నేతకు మగ్గంపై నిలువుగా అమర్చిన దారాలను ఏమని పిలుస్తారు? – పడుగు
10. బట్టల నేతకు మగ్గంపై అడ్డంగా అమర్చిన దారాలను ఏమని పిలుస్తారు? – పేక
11. చేనేత రంగంలో బెంగాల్ తర్వాత ద్వితీయ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది? – ఆంధ్రప్రదేశ్
12. భారతదేశంలో చేనేతలో ఆంధ్రప్రదేశ్ ఏ స్థానంలో ఉంది? – ద్వితీయ స్థానం
13. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు –
    → మరమగ్గాల ద్వారా తయారైన బట్టలతో పోటీ పడలేకపోవుట
    → మధ్యవర్తుల ప్రమేయం ఎక్కువ కావడం
    → పెట్టుబడి కొరత సమస్య
    → మారుతున్న ఫ్యాషన్లు, డిజైన్లు
    → మర్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం
14. **ఆంధ్రప్రదేశ్‌లోని చేనేత కేంద్రాలు – జిల్లాల పట్టిక**

# 8. పారిశ్రామిక విప్లవం

1. 1750లో పారిశ్రామిక విప్లవం మొదటగా ఏ దేశంలో ప్రారంభమైంది? – బ్రిటన్
2. పారిశ్రామిక విప్లవాన్ని వేగవంతం చేసిన ఆవిష్కరణ ఏది? – ఆవిరి యంత్రం లేదా స్టీమ్ ఇంజన్
3. ఆవిరియంత్రం (స్టీమ్ ఇంజన్) ని ఎవరు కనిపెట్టారు? – జేమ్స్‌వాట్
4. జేమ్స్‌వాట్ ఏ దేశానికి చెందిన శాస్త్రవేత్త? – ఇంగ్లండు
5. ఏ పెట్టుబడిదారునితో ఒప్పందం కుదుర్చుకుని జేమ్స్ వాట్ ఆవిరి యంత్రాలను ఉత్పత్తి చేశాడు? – బౌల్టన్
6. జేమ్స్‌వాట్, బౌల్టన్‌లు ఆవిరి యంత్రాలను తయారు చేయడం ద్వారా వచ్చిన లాభాలను ఎలా పంచుకున్నారు? – 2/3 వంతు బౌల్టన్, 1/3 వంతు జేమ్స్ వాట్
7. ఉత్పత్తిలో 'ఫ్యాక్టరీ విధానం' అనే కొత్త పద్ధతి అమలులోకి వచ్చిన కాలం ఏది? 1750–1850
8. నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధికి దోహదం చేసిన ఆవిష్కరణ ఏది? – ఆవిరి యంత్రం
9. రవాణాలో చలన శక్తి యంత్రం (లోకోమేటివ్) ను ఎవరు కనుగొన్నారు? – జార్జ్ స్టీవెన్సన్
10. ఇంగ్లండులో మొదటి లొకోమోటివ్‌ను ఎక్కడ నుండి ఎక్కడకు నడిపారు? – లివర్‌పూర్ నుండి మాంచెస్టర్ వరకు
11. కంకర రాళ్లతో రోడ్డును నిర్మించే పద్ధతిని ఎవరు కనుగొన్నారు? – జాన్ మెక్‌డెమ్
12. విమానాన్ని ఎవరు కనుగొన్నారు? – రైట్ సోదరులు
13. సబ్ కాంట్రాక్ట్ విధానంలో –
    → వర్తకులు దారాన్ని నేత పనివారి వద్దకు తీసుకువెళ్తారు

→ వర్తక శ్రేణుల విధానలో లాగ ఏమి ఉత్పత్తి చేయాలో వర్తకులే నిర్ణయిస్తారు.

→ మొత్తం పని వివిధ సమూహాల చేత చేయబడుతుంది.

14. వర్తక శ్రేణులు –

→ చేతివృత్తుల కళాకారులకు నేతపని నేర్చుకునే అవకాశం కల్పించబడుతుంది.

→ పెట్టుబడిదారులు ఉత్పత్తుల నాణ్యతను మరియు ధరను నిర్ణయిస్తారు.

# 9. ఫ్యాక్టరీలో ఉత్పత్తి – కాగితపు పరిశ్రమ

1. ఆంధ్రప్రదేశ్‌లో కాగితపు మిల్లులు ఎక్కడెక్కడ ఉన్నాయి? – రాజమండ్రి, కర్నూలు
2. కాగితం పరిశ్రమకు కావాల్సిన ప్రధాన ముడిసరుకులు – మెత్తని కలప, ఉప్పు, కాస్టిక్ సోడా, పరిశుభ్రమైన నీరు, విద్యుత్
3. కాగితం పరిశ్రమకు ఏ చెట్ల కలపను ఉపయోగిస్తారు? – వెదురు, యూకలిప్టస్, సుబాబుల్
4. ప్రస్తుతం కాగితం తయారీకి వెదురుకు బదులుగా ఏ కలపను ఉపయోగిస్తున్నారు? – సుబాబుల్ కలప
5. కాగితం తయారీలోని ముఖ్యమైన దశలు ఏవి? – కలపను ముక్కలుగా చేయడం → కలపను ముక్కలుగా చేయడం → కలప గుజ్జు తయారు చేయడం→ గుజ్జును పరచడం → ఒత్తడం → కటింగ్
6. కాగితం పరిశ్రమ రోజులో ఎన్ని గంటలు పని చేస్తుంది? – 24 గంటలు
7. పరిశ్రమలలోని శాశ్వత కార్మికులకు ఉండే సౌకర్యాలు –
   → ప్రతి నెల క్రమం తప్పకుండా వేతనాలు వస్తాయి.
   → ప్రావిడెంట్ ఫండ్ లేదా భవిష్యనిధి సౌకర్యం ఉంటుంది.
   → ఆరోగ్య భీమా సౌకర్యం ఉంటుంది.
   → ప్రమాదానికి గురైతే నష్ట పరిహారం చెల్లిస్తారు.
   → వేతనంతో కూడిన సెలవులు ఉంటాయి.
   → లాభాలలో కార్మికులకు వాటా ( బోనస్ ) ఉంటుంది.
8. పరిశ్రమల్లో పనిచేసే కార్మికుల కోసం ఏర్పాటుచేసిన వైద్యశాలలు ఏవి? – ఇ.ఎస్.ఐ. వైద్యశాలలు

# 10. రవాణా వ్యవస్థ – ప్రాధాన్యత

1. రాష్ట్రాల రాజధానులను, ముఖ్య పట్టణాలను కలుపుతూ నిర్మించిన రహదారులను ఏమంటారు? – జాతీయ రహదారులు
2. జాతీయ రహదారుల నిర్మాణం, నిర్వహణ ఎవరి బాధ్యత? – కేంద్ర ప్రభుత్వం
3. 7వ నెం. జాతీయరహదారి ఏయే రాష్ట్రాల గుండా వెళుతుంది? – ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడు
4. జిల్లా కేంద్రాలను, చిన్న చిన్న పట్టణాలను కలిపే రహదారులను ఏమని పిలుస్తారు? – రాష్ట్ర రహదారులు
5. గ్రామీణ రహదారులను ఎవరు నిర్వహిస్తారు? – గ్రామ పంచాయతీలు
6. పట్టణ రహదారులను ఎవరు నిర్వహిస్తారు? – మునిసిపాలిటీలు మరియు కార్పొరేషన్‌లు
7. భారతదేశ ప్రయాణీకులలో 1/5 వంతు మంది ఏ రవాణాను ఉపయోగిస్తారు? – రైలు మార్గాలు
8. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు ఎన్ని రైల్వే స్టేషన్లు ఉన్నాయి? – 650
9. ఆంధ్రప్రదేశ్‌లోని రైలు మార్గాల పొడవు – సుమారు 5000 కి.మీ.
10. ఆంధ్రప్రదేశ్‌లోని దేశీయ విమానాశ్రయాలు ఎన్ని ఉన్నాయి? – 6
11. ఆంధ్రప్రదేశ్‌లో విమానాశ్రయాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? – విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, విజయవాడ, పుట్టపర్తి, కడప
12. ఆంధ్ర ప్రదేశ్‌లో ఎన్ని ఓడ రేవులు ఉన్నాయి? – 15
13. ఆంధ్ర ప్రదేశ్‌లోని ఓడరేవులలో అతి పెద్దది ఏది? – విశాఖపట్టణం రేవు.
14. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ మంది ఏ రవాణాను ఉపయోగిస్తారు? – రోడ్డు రవాణా
15. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ద్వారా ఎంతమంది ఉపాధి పొందుతున్నారు? – 1,20,000
16. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ప్రతి రోజూ ఎంత మంది ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేస్తున్నది? – 1.25 కోట్లు
17. ఆంధ్రప్రదేశ్ రోడ్లపై తిరిగే వాహనాలలో ద్విచక్రవాహనాల వంతు ఎంత? – 3/4 వంతు
18. వాహనాలను నడిపే వారు తప్పనిసరిగా ఏది కలిగి ఉండాలి? – డ్రైవింగ్ లైసెన్స్
19. ద్విచక్ర వాహనాలను నడిపేవారు తప్పనిసరిగా ఏది ధరించాలి? – హెల్మెట్

M.V.Reddy 9978500780

20. దేశంలో రోడ్డు భద్రత వారోత్సవాలను ఎప్పుడు నిర్వహిస్తారు? – ప్రతి సంవత్సరం మొదటి వారం

# 11. కొత్త రాజ్యాలు – రాజులు

1. రాజులు ఎవరెవరిని తమ సామంతులుగా నియమించేవారు? – భూస్వాములను, యుద్ధ యోధులను
2. ఎల్లోరాలోని 15 వ నెంబర్ గుహ ఎవరి కాలంనాటిది? – రాష్ట్ర కూటులు
3. రాష్ట్ర కూటులు ఎవరి సామంత రాజులు? – చాళుక్యులు
4. రాష్ట్రకూటులలో మొదటి రాజు – దంతిదుర్గుడు
5. హిరణ్యగర్భ అనే సంస్కార విధిని నిర్వహించడం ద్వారా ఏ రాష్ట్రకూట రాజు సింహాసనమధిష్టించాడు? – దంతి దుర్గుడు
6. దంతిదుర్గుడు హిరణ్యగర్భ అనే సంస్కార విధిని ఎందుకు నిర్వహించాడు? – తాను పుట్టుకతో క్షత్రియుడు కానందున రాజుగా అర్హత పొందడానికి
7. బ్రాహ్మణులైనప్పటికీ తమ వంప్రదాయ వృత్తులను వదిలిపెట్టి కర్ణాటక, రాజస్థాన్‌లలో రాజ్యాలను ఎవరు స్థాపించారు? – కర్ణాటకలో కదంబ మయూరశర్మ, రాజస్థాన్‌లో గూర్జర ప్రతిహార హరిశ్చంద్రుడు
8. శాసనాలలో మొదట పేర్కొనే భాగాన్ని ఏమని పిలుస్తారు? – ప్రశస్తి
9. పాలకుల విజయాలను, పరాక్రమాలను దేనిలో వర్ణించేవారు? – ప్రశస్తిలలో
10. ప్రశస్తిలను ఎవరు రాసేవారు? – బ్రాహ్మణ పండితులు
11. ప్రతీహార రాజైన నాభట్టు విజయాలను తెలిపే ప్రశస్తి ఎక్కడ లభించింది? – మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో
12. విదర్భ అనేది ఏ రాష్ట్రములోని ప్రాంతం? – మహారాష్ట్ర
13. కళింగ అనేది ప్రస్తుతం ఏ రాష్ట్రం? – ఒరిస్సా
14. నాగభట్టు కనోజ్ పాలకుడైన .........పై విజయం సాధించాడు. – చక్రాయుధు
15. వంగ అనేది ఏ రాష్ట్రంలోని రాజ్యం? – బెంగాల్
16. అనార్త అనేది ఏ రాష్ట్రంలోని రాజ్యం? – గుజరాత్
17. మాళవ అనేది ఏ రాష్ట్రంలోని రాజ్యం? – మధ్య ప్రదేశ్
18. కాశ్మీర్ రాజుల చరిత్రను తెలిపే గ్రంథం ఏది? – రాజ తరంగిణి
19. కాశ్మీర్ రాజుల చరిత్రపై సంస్కృత పద్యాన్ని ఎవరు రాశాడు? – కల్హణుడు
20. త్రిభువన చక్రవర్తి అంటే అర్థం ఏమిటి? – ముల్లోకాలకు రాజు
21. రాజులు తాము రాజ్యంలో పొందిన ఆదాయాన్ని దేని కోసం ఖర్చు చేసేవారు? – పరిపాలనకు, దేవాలయాల నిర్మాణానికి, కోటల నిర్మాణానికి
22. కనోజ్ అనేది ఏ నదీలోయలోని ప్రాంతం? – గంగానది
23. ఏ ప్రాంతం కోసం గూర్జర ప్రతీహారులు, రాష్ట్రకూటులు, పాల వంశీయులు మధ్య సుదీర్ఘ పోరాటం జరిగింది? – కనోజ్
24. కనోజ్ పై నియంత్రణ కోసం గూర్జర ప్రతీహారులు, రాష్ట్రకూటులు, పాల వంశీయులు చేసిన సుదీర్ఘ పోరాచాన్ని ఏ పేరుతో పిలుస్తారు? – త్రైపాక్షిక పోరాటం
25. క్రీ.శ. 997–1030 మధ్య కాలంలో ఆఫ్ఘనిస్తాన్‌ను పాలించిన సుల్తాన్ ఎవరు? – గజనీ
26. గుజరాత్‌లోని సోమనాథ్ దేవాలయంపై దాడి చేసిన సుల్తాన్ ఎవరు? – మహమూద్ గజనీ
27. మహమూద్ గజనీ తాను దోచుకెళ్లిన సంపదను దేనికి వినియోగించాడు? – రాజధానిని వైభవంగా మలచడానికి
28. భారత ఉపఖండం గూర్చి రచనలు చేసే పనిని మహమూద్ గజనీ ఎవరికి అప్పగించాడు? – ఆల్ బిరూనీ
29. ఆల్ బిరూనీ అరబ్బీ భాషలో రచించిన గ్రంథం ఏది? – కితాబ్ అల్ హింద్
30. చౌహానులుగా పిలువబడిన చహమనులు ఏ ప్రాంతాన్ని పాలించాడు? – ఢిల్లీ, అజ్మీర్
31. రాజ్య విస్తరణ చేయడానికి చౌహానులు గుజరాత్‌లో ఎవరితో పోరాటం చేశారు? – చాళుక్యులతో
32. రాజ్య విస్తరణ చేయడానికి చౌహానులు ఉత్తర ప్రదేశ్‌లో ఎవరితో పోరాటం చేశారు? – గహద్వాలులు
33. 1191లో మహమ్మద్ ఘోరీని ఓడించిన చౌహాన్ వంశపు రాజు – మూడవ పృథ్వీరాజ్
34. మహమ్మద్ ఘోరీ చేతిలో మూడవ పృథ్వీరాజ్ ఏ సంవత్సరంలో ఓడిపోయాడు? – 1192
35. ముత్తరాయార్‌లు ఏ ప్రాంతాన్ని పరిపాలించారు? – కావేరి డెల్టా
36. కాంచీపురాన్ని పాలించిన రాజవంశం ఏది? – పల్లవులు
37. చోళ వంశ స్థాపకుడు ఎవరు? – విజయాలయుడు
38. తంజావూరు పట్టణాన్ని, అక్కడ నిశంభసూదిని దేవాలయాన్ని నిర్మించిన చోళ రాజు ఎవరు? – విజయాలయుడు

M.V.Reddy:8978500780

39. చోళ రాజులలో అతి శక్తిమంతుడుగా పేరున్న రాజు ఎవరు? – మొదటి రాజరాజు
40. మొదటి రాజరాజు ఏ సంవత్సరంలో అధికారంలోకి వచ్చాడు? – క్రీ.శ. 985
41. మొదటి రాజరాజు కుమారుడు ఎవరు? – రాజేంద్రుడు
42. నౌకాదళాన్ని అభివృద్ధిచేసి గంగానదీలోయ, శ్రీలంక, ఆగ్నేయాసియా ప్రాంతాలపై దాడిచేసిన చోళ రాజు – రాజేంద్రుడు
43. రాజ్యాన్ని మండలాలుగా, మండలాలను తిరిగి వలనాడులుగా, నాడులుగా విభజించినది ఎవరు? – చోళులు
44. చోళుల కాలంలో రైతుల స్థిర నివాసాలను ఏమని పిలిచేవారు? – ఉర్
45. వ్యవసాయం, నీటిపారుదలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన రాజులు ఎవరు? – చోళులు
46. చోళుల కాలంలో నాడులు అంటే – ఉర్‌ల సమూహం
47. చోళుల కాలంలో వెల్లాల కులానికి చెందిన సంపన్నులైన రైతులు నాడుల పాలనా వ్యవహారాలను చూసేవారు.
48. చోళుల కాలంనాటి భూస్వాములు ఏయే బిరుదులను కలిగి ఉండేవారు? – మువ్వేందవేలన్, అరయ్యార్
49. చోళుల శాసనాల ప్రకారం వెల్లన్ వాగై అంటే ఏమని అర్థం? – బ్రాహ్మణేతరులకు చెందిన భూమి
50. చోళుల శాసనాల ప్రకారం బ్రహ్మదేయ అంటే ఏమని అర్థం? – బ్రాహ్మణులకు బహుకరించిన భూమి
51. చోళుల శాసనాల ప్రకారం శాలభోగ అంటే ఏమని అర్థం? – పాఠశాల నిర్వహణకు ఉపయోగించే భూమి
52. చోళుల శాసనాల ప్రకారం దేవాదాన, తిరునామత్తక్కని అంటే ఏమని అర్థం? – దేవాలయాలకు బహుకరించిన భూమి
53. చోళుల శాసనాల ప్రకారం పళ్లిచ్చందం అంటే ఏమని అర్థం? – జైన సంస్థలకు విరాళమిచ్చిన భూమి
54. చోళుల కాలంనాటి నగరం అంటే – వర్తక సంఘాలు
55. చోళుల కాలంనాటి 'సభ' ఏర్పాటు, నిర్వహణను ఏ శాసనం తెలియజేస్తున్నది? – ఉత్తర మేరూర్ శాసనం
56. నీటిపారుదల, తోటలు, దేవాలయాల నిర్వహణను ప్రత్యేక కమిటీల ద్వారా పరిపాలనను ఎవరు నిర్వహించారు? – చోళులు
57. చోళుల కాలంలో సభకు ఎన్నిక కావడానికి ఉండాల్సిన అర్హతలు –
   → పన్ను చెల్లించే భూమిని కలిగి ఉండాలి.
   → సొంత ఇల్లు కలిగి ఉండాలి.
   → వారి వయస్సు 35–60 సంవత్సరాల మధ్య ఉండాలి.
   → వేదాల గురించి తెలిసి ఉండాలి.
   → ఏదైనా కమిటీలో మూడు సంవత్సరాలు సభ్యులుగా ఉన్నవారు అనర్హులు.
   → గతంలో లెక్కలు చూపనివారు, వారి బంధువులు అనర్హులు.
58. చోళుల కాలం నాటి ప్రసిద్ధమైన ప్రతిమలు – కాంస్య ప్రతిమలు
59. చోళుల కాలంనాటి సామాన్యుల జీవితాలను గురించి తెలిపే గ్రంథం ఏది? – పెరియ పురాణం

## 12. ప్రాంతీయ రాజ్యాల ఆవిర్భావం – కాకతీయులు

1. అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించిన పల్నాటి వీరులు ఎవరు? – బ్రహ్మనాయుడు, బాలచంద్రుడు
2. తెలంగాణ ప్రజలు జరుపుకునే ముఖ్యమైన జాతర – సమ్మక్క, సారక్క జాతర
3. తెలంగాణ ప్రాంతంలో గిరిజనుల హక్కుల కోసం రాజులతో పోరాడిన మహిళలు ఎవరు? – సమ్మక్క, సారక్క
4. పశువుల కాపరుల రక్షణ, హక్కుల కోసం నెల్లూరు రాజులతో పోరాటం చేసినది ఎవరు? – కాటమరాజు
5. వరంగల్లు ప్రాంతాన్ని ఏ రాజవంశం వారు పరిపాలించారు? – కాకతీయులు
6. తెలుగులో మొదటి పద్య కావ్యం ఏది? – శ్రీమదాంధ్ర మహాభారతం
7. శ్రీమదాంధ్ర మహాభారతాన్ని రచించిన కవులు ఎవరు? – నన్నయ, తిక్కన, ఎర్రాప్రెగడ
8. కవిత్రయం అని ఏ కవులను పిలుస్తారు? – నన్నయ, తిక్కన, ఎర్రాప్రెగడ
9. వరంగల్లు కోటలో స్వయంభూ శివాలయాన్ని ఎవరు నిర్మించారు? – కాకతీయులు
10. కాకతీయుల చరిత్రను తెలిపే గ్రంథాలు ఏవి? – ప్రతాపరుద్ర యశోభూషణం, క్రీడాభిరామం, ప్రతాపరుద్ర చరిత్ర
11. ప్రతాపరుద్ర యశోభూషణం అనే గ్రంథాన్ని ఏ కవి రచించాడు? – విద్యానాథుడు
12. క్రీడాభిరామం అనే గ్రంథాన్ని ఏ కవి రచించాడు? – వినుకొండ వల్లభరాయుడు
13. ప్రతాపరుద్ర చరిత్ర అనే గ్రంథాన్ని ఏ కవి రచించాడు? – ఏకామ్రనాథుడు
14. కాకతీయ వంశం మూలపురుషుడు ఎవరు? – దుర్జయ
15. కాకతీయుల ఆస్థాన భాష ఏది? – తెలుగు భాష

16. తెలుగు మాట్లాడే ప్రజలందరినీ ఒకే ఛత్రం కిందకి తెచ్చిన పాలకులు - కాకతీయులు
17. తెలుగు భాష మాట్లాడే ప్రాంతాల సమైక్యతకు కృషిచేసిన రాజులు ఎవరు? - కాకతీయులు
18. కాకతీయ రాజులలో ముఖ్యులు - వారి పాలనాకాలంః-
రెండవ ప్రోలరాజు (క్రీ.శ.1116-1157), రుద్రదేవుడు (క్రీ.శ.1158-1195),
గణపతి దేవుడు (క్రీ.శ. 1199-1262), రుద్రమదేవి (క్రీ.శ.1261-1289),
ప్రతాపరుద్రుడు (క్రీ.శ. 1289-1323)
18. కాకతీయులు ఎవరి సామంత రాజులు? - పశ్చిమ చాళుక్యులు
19. రాజధానిని అనుమకొండ నుండి ఓరుగల్లుకు మార్చిన కాకతీయ రాజు ఎవరు? - రుద్రదేవుడు
20. ఓరుగల్లు (నేటి వరంగల్లు) నగరాన్ని, ఓరుగల్లు కోటను ఏ కాకతీయ రాజు నిర్మించాడు? - రుద్రదేవుడు
21. వేయి స్తంభాల గుడి ఎక్కడ ఉంది? - హనుమకొండ
22. వేయిస్తంభాల దేవాలయాన్ని ఏ కాకతీయ రాజు నిర్మించాడు? - రుద్రదేవుడు
23. కాకతీయులు ఓరుగల్లు కోటలో ఏ దేవాలయాన్ని నిర్మించారు? - స్వయంభూ శివాలయం
24. కాకతీయుల వంశ దైవం ఎవరు? - స్వయంభూ శివుడు
25. కాకతీయ వంశంలోని మహిళా పాలకురాలు ఎవరు? - రుద్రమదేవి
26. రుద్రమదేవి పాలనాకాలం ఏది? క్రీ.శ.1262-1289
27. రుద్రమదేవి ఎన్ని సంవత్సరాల పాటు పరిపాలన చేశారు? - 27 సంవత్సరాలు
28. ఢిల్లీని పాలించిన మహిళా పాలకురాలు ఎవరు? - రజియా సుల్తానా
29. రుద్రమ దేవి పరిపాలన, ధైర్యసాహసాలను కొనియాడిన ప్రముఖ ఇటాలియన్ యాత్రికుడు ఎవరు? - మార్కోపోలో
30. శాసనాలలో రుద్రమదేవి ఏ పేరుతో కీర్తించారు? - రుద్రదేవ మహారాజు
31. రుద్రమదేవి మనుమడైన కాకతీయ రాజు - ప్రతాపరుద్రుడు
32. నాయంకర విధానం అనేది - సైనిక విధానం
33. సైన్యంలో నాయంకర విధానాన్ని ప్రవేశపెట్టిన రాజులు - కాకతీయులు
34. రుద్రదేవ మహారాజు వద్ద ప్రవేశ ద్వార సంరక్షకుడుగా పనిచేసిన నాయకుడు ఎవరు? బొల్లి నాయకుడు
35. క్రంజ గ్రామంలోని కళ్యాణ కేశవ దేవాలయ సేవకులకు భూములను ఎవరు దానమిచ్చారు? - బొల్లినాయకుడు
36. రుద్రమదేవిని రుద్రదేవ మాహారాజు అని ఎవరు కీర్తించారు? - బొల్లి నాయకుడు
37. కాకతీయుల కాలంలో ఎవరెవరు చెరువులను తవ్వించారు?- రాజ కుటుంబీకులు, సామంతులు, వ్యాపారులు, వృత్తి పనివారు
38. దేవాలయాల నిర్మాణానికి భూములను అధికంగా దానం చేసిన కాకతీయ స్త్రీలు - ముప్పమాంబ, మైలమ్మ
39. మోటుపల్లి శాసనం ఏ రాజు గురించి తెలియజేస్తోంది? - గణపతి దేవుడు
40. మోటుపల్లి శాసనం ద్వారా విదేశీ వ్యాపారాన్ని ప్రోత్సహించిన కాకతీయ రాజు ఎవరు? - గణపతి దేవుడు
41. మోటుపల్లి అభయ శాసననాన్ని వేయించిన కాకతీయ రాజు ఎవరు? - గణపతి దేవుడు
42. కాకతీయరాజ్యాన్ని సందర్శించి ఇక్కడ నుండి వజ్రాలు, సాలెగూడు మాదిరి సన్నని నేతబట్టలు విదేశాలకు ఎగుమతి అయ్యేవని , వీటిని ధరించడానికి మోజుపడని విదేశీ రాజులు, రాణులు గానీ నాడు లేరని తెలిపిన ఇటలీ యాత్రికుడు- మార్కోపోలో
43. కాకతీయ రాజ్యంపై దండయాత్ర చేసిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు? - మహ్మద్‌బిన్ తుగ్లక్
44. మహ్మద్‌బిన్ తుగ్లక్ కాకతీయ రాజ్యంపై ఏ సంవత్సరంలో దాడి చేశాడు? - 1123
45. మహ్మద్‌బిన్ తుగ్లక్ ఏ రాజును ఓడించి కాకతీయల పాలనకు ముగింపు పలికాడు? -ప్రతాపరుద్రుడు
46. కులం అడ్డుగోడలను ఛేదించిన పల్నాటి వీరుల చరిత్రను ఏ కవి రచించాడు? - శ్రీనాధుడు

## 13. విజయనగర రాజులు

1. కర్ణాటక సామ్రాజ్యం అని ఏ సామ్రాజ్యం పిలువపడింది? - విజయనగర సామ్రాజ్యం
2. విజయనగర సామ్రాజ్యం ఏ ప్రాంతంలో ఉండేది? - కర్ణాటక
3. విజయనగర సామ్రాజ్యాన్ని ఏ నది ఒడ్డున స్థాపించారు? - తుంగభద్ర
4. విజయనగర సామ్రాజ్య స్థాపకులు ఎవరు? - హరిహర బుక్కరాయలు
5. ఎవరి ఆశీస్సులతో హరిహర బుక్కరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు? - విద్యారణ్యస్వామి
6. విజయనగర రాజులు ఏ దేవున్ని ఆరాధించేవారు? - విరూపాక్ష దేవుడు
7. విజయనగర సామ్రాజ్యం సుమారు ఎన్ని సంవత్సరాలు వర్ధిల్లింది? - 250 సంవత్సరాలు

M.V.Reddy.9978500780

8. విజయనగర సామ్రాజ్యాన్ని పాలించిన రాజవంశాలు వరుసగా – సంగమ, సాళువ, తుళువ, ఆరవీటి వంశాలు
9. హరిహర బుక్కరాయలు ఏ వంశానికి చెందినవారు? – సంగమ వంశం
10. తెలుగు భాషకు సముచిత స్థానం ఇచ్చిన విజయనగర రాజు ఎవరు? –శ్రీ కృష్ణదేవరాయలు
11. తుంగభద్ర నదికి ఉత్తరంగా వెలసిన రాజ్యాలలో ముఖ్యమైనది ఏది? – బహుమనీ సామ్రాజ్యం
12. బహుమనీ సామ్రాజ్యానికి రాజధాని ఏది? – గుల్బర్గా
13. 1489–1520 మధ్య కాలంలో బహుమనీ సామ్రాజ్యం ఐదు చిన్న రాజ్యాలుగా విడిపోయింది. వాటిలో ముఖ్యమైనవి ఏవి? – బీజాపూర్, గోల్కొండ
14. 1420లో విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన ఇటలీ యాత్రికుడు ఎవరు? – నికోలో కోంటి
15. 1443లో విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన పర్షియన్ యాత్రికుడు ఎవరు? – అబ్దుల్ రజాక్
16. 1520లో విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన పోర్చుగీస్ యాత్రికుడు ఎవరు? – పెయిజ్
17. 1537లో విజయనగర సామ్రాజ్యాన్ని సందర్శించిన పోర్చుగీస్ యాత్రికుడు ఎవరు? – న్యూనిజ్
18. విజయనగర పట్టణాన్ని ఏ నది ఒడ్డున నిర్మించారు? – తుంగభద్రనది
19. విజయనగరంలోని ప్రధాన దేవాలయాలు ఏవి? – విరూపాక్ష, పంపాదేవి ఆలయాలు
20. "విజయనగరం ఏడు వలయాలతో ఏర్పడి, కోట గోడలు కలిగి ఉంది" అని పేర్కొన్న పర్షియన్ యాత్రికుడు – అబ్దుల్ రజాక్
21. శ్రీకృష్ణదేవరాయలు మరియు ఇరువురు భార్యల కంచు విగ్రహాలను ఏ దేవాలయంలో చూడవచ్చు? – తిరుమల
22. పురావస్తు శాస్త్రవేత్తల ప్రకారం విజయనగరం నాలుగు భాగాలుగా విభజింపబడింది.
    - → మొదటి భాగంలో గుట్టలపై ఆలయాలు నిర్మించారు.
    - → రెండవ భాగంలో పంటభూములు, కాల్వలు ఉన్నాయి.
    - → మూడవ భాగంలో అతఃపుర భవనాలు, రాజ భవనాలు, ముఖ్య నాయకుల నివాసాలు ఉన్నాయి.
    - → నాల్గవ భాగంలో సామాన్య ప్రజలు నివసించేవారు.
23. సైన్యంలో ముస్లిం పోరాటయోధులను నియమించి వారికి నూతన యుద్ధతంత్రాలు నేర్పించిన విజయనగర రాజు – రెండవ దేవరాయలు
24. విజయనగర సైన్యంలో తుపాకులను, ఫిరంగులను ప్రవేశపెట్టిన రాజు – రెండవ దేవరాయలు
25. ఆధునిక అశ్వదళం, సైనిక దళాలను రెండింటినీ కలిపి ఒక శక్తివంతమైన సైన్యాన్ని ఏర్పరిచిన విజయనగర రాజు – రెండవ దేవ రాయలు
26. శ్రీకృష్ణ దేవరాయల కాలంలో విజయనగరం సందర్శించిన పోర్చుగీసు యాత్రికుడు – డోమింగో పేయిజ్
27. "రాజువద్ద గల లక్షలకొద్దీ బలమైన సైన్యంలో 35,000 అశ్వదళం, ఏ సమయంలోనైనా, ఎక్కడైనా యుద్ధం చేయడానికి సిద్ధంగా ఉండేవారట. అందువల్ల ఆయన అంటే ఇతర రాజులకు భయం" అని పెయిజ్ ఏ రాజు గురించి పేర్కొన్నాడు? – శ్రీకృష్ణ దేవరాయలు
28. నాయంకర విధానాన్ని ప్రవేశపెట్టిన రాజ వంశం ఏది? – విజయనగర రాజులు
29. నాయంకర విధానం అనేది దేనికి సంబంధించినది? – సైన్యం
30. విజయనగర రాజుల కాలంలో రాజుకు కావాల్సిన సైన్యాన్ని ఎవరు నిర్వహించేవారు? – అమర నాయకులు
31. విజయనగర రాజుల కాలంనాటి అమరం అంటే అర్థం ఏమి? – ఒక నిర్ణీతప్రాంతంపై రెవెన్యూ శిస్తు వసూలు చేసే అధికారం
32. విజయనగర రాజుల కాలంలో గ్రామాలు, పట్టణాలు ఎవరి నియంత్రణలో ఉండేవి? – అమర నాయకులు
33. ఢిల్లీ సుల్తానుల కాలంలో ఇక్తా అధికారిని ఏమని పిలిచేవారు? – అమీర్
34. విజయనగర రాజుల కాలంలో చెరువులు, కాలువలను ఎవరు నిర్మించారు? – రాజులు, అమర నాయకులు, వర్తకులు
35. తిమ్మయ్య దండనాయకుడు తిరుమల దేవాలయ నిధి నుండి 300 బంగారు నాణాలను ఖర్చుచేసి చెరువులను, కాలువలను తవ్వించాడని ఏ శాసనం తెలియజేస్తోంది? – చంద్రగిరి శాసనం
36. బహుమనీ సుల్తానులు, గజపతులపై విజయవంతంగా సైన్యాన్ని నడిపిన విజయనగర రాజు – శ్రీకృష్ణ దేవరాయలు
37. ఏ విజయనగర రాజు కాలంలో పోర్చుగీసువారు గోవాపై నియంత్రణ సాధించారు? – శ్రీకృష్ణ దేవరాయలు
38. శ్రీకృష్ణ దేవరాయలు ఏ విదేశీయులతో స్నేహపూర్వక సంబంధాలను కలిగి ఉండేవాడు? – పోర్చుగీసువారు
39. విజయనగర రాజులు ఏ పండుగ రోజున తమ సైనిక దళ ప్రదర్శన నిర్వహించేవారు? – విజయదశమి
40. దేవాలయాలకు గోపురాల నిర్మాణంపై శ్రద్ధ చూపిన విజయనగర రాజు ఎవరు? – కృష్ణదేవ రాయలు
41. శ్రీకృష్ణదేవరాయలు ఏయే దేవాలయాలకు పెద్ద మొత్తంలో విరాళాలను సమర్పించాడు? – తిరుపతి, శ్రీశైలం, అహోబిళం
42. శ్రీకృష్ణ దేవరాయలు రచించిన గ్రంథం ఏది? – ఆముక్త మాల్యద

M.V. Reddy .8978500789

43. శ్రీకృష్ణ దేవరాయలు తన ఆముక్తమాల్యదలో ఏ తమిళ కవయిత్రి జీవితం గూర్చి రచించాడు? - ఆండాల్
44. శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన కవులను ఏమని పిలుస్తారు? - అష్ట దిగ్గజాలు
45. అష్ట దిగ్గజాలు అంటే ఎవరెవరు? - అల్లసాని పెద్దన, ధూర్జటి, తెనాలి రామకృష్ణుడు, ముక్కు తిమ్మన, పింగళి సూరన, రామ రాజ భూషణుడు, మదయగారి మల్లన, అయ్యలరాజు రామభద్రుడు
46. రక్కసి తంగడి యుద్ధం ఎయే రాజుల మధ్య జరిగింది? - బహుమనీ సుల్తానులకు, విజయనగర రాజులకు మధ్య
47. రక్కసి తంగడి యుద్ధానికి మరో పేరు? - తళ్లికోట యుద్ధం
48. రక్కసి తంగడి యుద్ధంలో ఏ విజయనగర రాజు ఓడిపోయాడు? - ఆళియ రామరాయలు
49. రక్కసి తంగడి యుద్ధం తర్వాత విజయనగర రాజులు తమ రాజధానిని ఎక్కడకు మార్చారు? - చంద్రగిరి
50. విజయనగర సామ్రాజ్యాన్ని ఏ సంవత్సరంలో స్థాపించారు? - క్రీ.శ.1336
51. శ్రీకృష్ణదేవ రాయల పాలనాకాలం ఏది? - క్రీ.శ.1509 నుండి 1529
52. రక్కసి తంగడి యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది? - 1565
53. విజయనగర రాజులలో ముఖ్యులు - వారి పాలనా కాలం
హరిహర రాయలు - క్రీ.శ.1336 నుండి 1357 వరకు,
మొదటి బుక్క రాయలు - 1357 నుండి 1377 వరకు
రెండవ హరిహర రాయలు - 1377 నుండి 1404 వరకు,
రెండవ దేవరాయలు - 1426 నుండి 1446 వరకు
సాళువ నర్సింహరాయలు - 1486 నుండి 1491 వరకు,
శ్రీకృష్ణ దేవరాయలు - 1509 నుండి 1529 వరకు
అచ్యుత దేవరాయలు - 1529 నుండి 1542 వరకు,
ఆలియ రామరాయలు - 1543 నుండి 1565 వరకు
వెంకటపతి రాయలు - 1585 నుండి 1614 వరకు

## 14. మొఘల్ సామ్రాజ్యం

1. స్వాతంత్ర్య దినోత్సవం నాడు భారతదేశ ప్రధాని ఎక్కడ నుండి జెండా ఎగురవేస్తాడు? - ఎర్రకోట
2. మొఘల్ చక్రవర్తుల నివాసం ఏది? - ఎర్రకోట
3. ఎర్రకోట ఏ నగరంలో ఉంది? - ఢిల్లీ
4. మొఘలులు మధ్య ఆసియాలోని ఏ ప్రాంతానికి చెందినవారు? - ఉజ్బెకిస్తాన్, మంగోలియా
5. మొఘల్ చక్రవర్తులలో మొట్టమొదటివాడు - బాబర్
6. మొఘల్ రాజ్య స్థాపకుడు ఎవరు? - బాబర్
7. బాబర్ ఏ సంవత్సరంలో మొఘల్ సామ్రాజ్య స్థాపన చేశాడు? - 1526
8. 1526లో బాబర్ ఎవరిని ఓడించి మొఘల్ రాజ్యస్థాపన చేశాడు? - ఢిల్లీ సుల్తాన్ అయిన ఇబ్రహీం లోడీని
9. భారత యుద్ధతంత్రంలో తుపాకులను, ఫిరంగులను ఎవరు ప్రవేశపెట్టిన చక్రవర్తి - బాబర్
10. బాబర్ తర్వాత మొఘల్ సింహాసనాన్ని ఎవరు అధిష్టించారు? - హుమయూన్
11. హుమయూన్‌ను ఓడించి, ఇరాన్‌కు తరిమివేసిన పాలకుడు ఎవరు? - షేర్‌ఖాన్
12. 1555లో తిరిగి ఢిల్లీని ఆక్రమించుకోవడానికి హుమయూన్ ఎవరి సహాయం పొందాడు? - సఫావిద్ షా
13. ప్రమాదంలో మరణించిన మొఘల్ చక్రవర్తి ఎవరు? - హుమయూన్
14. హుమయూన్ తర్వాత మొఘల్ సింహాసనాన్ని ఎవరు అధిష్టించారు? - అక్బర్
15. అక్బర్ చక్రవర్తి అయ్యేనాటికి అతని వయస్సు ఎంత? - 13 సంవత్సరాలు
16. దండయాత్రల ద్వారా మొఘల్ సామ్రాజ్యాన్ని విస్తరింపజేసిన చక్రవర్తి ఎవరు? - అక్బర్
17. అక్బర్ తర్వాత మొఘల్ సింహాసనాన్ని ఎవరు అధిష్టించారు? - జహంగీర్
18. జహంగీర్ తర్వాత మొఘల్ సింహాసనాన్ని ఎవరు అధిష్టించారు? - షాజహాన్
19. దక్కన్ ప్రాంతంలో మొఘల్ సామ్రాజ్యాన్ని ఎవరు విస్తరించజేశారు? - షాజహాన్
20. మొగల్ సింహాసనం కోసం ఎవరి కుమారుల మధ్య సంఘర్షణ జరిగింది? - షాజహాన్
21. తన ముగ్గురు సోదరులను ఓడించి, చంపి సింహాసనమధిష్టించిన మొఘల్ చక్రవర్తి ఎవరు? - ఔరంగజేబు
22. తన తండ్రిని ఆగ్రా జైలులో బందీగా చేసిన మొఘల్ చక్రవర్తి ఎవరు? - ఔరంగజేబ్
23. షాజహాన్ తర్వాత మొఘల్ సింహాసనాన్ని ఎవరు అధిష్టించారు? - ఔరంగజేబు
24. ఏ చక్రవర్తి కాలంలో అస్సాం మొఘల్ సామ్రాజ్యంలో భాగమైంది? - ఔరంగజేబు
25. ఔరంగజేబుపై తిరుగుబాటు చేసిన సిక్కు గురువులు - గురుతేజ్ బహదూర్, గురుగోవింద సింగ్
26. స్వతంత్ర మరాఠా రాజ్య స్థాపకుడు ఎవరు? - శివాజీ

27. బీజపూర్, గోల్కొండ ఆక్రమించిన మొఘల్ చక్రవర్తి ఎవరు? - ఔరంగజేబు
28. మొఘలులతో వైవాహిక సంబంధాలను ఏర్పరుచుకున్న రాజులు ఎవరు? - రాజపుత్రులు
29. రాజపుత్ర రాజైన అంబర్ రాకుమార్తె ఎవరి తల్లి? - జహంగీర్
30. అంబర్ అని ఏ నగరాన్ని పిలిచేవారు? - జైపూర్
31. రాజపుత్ర వంశానికి చెందిన జోథ్‌పూర్ యువరాణి ఎవరి తల్లి? - షాజహాన్
32. మన్సబ్‌దారీ విధానం ఎవరికి సంబంధించినది? - మొఘలులు
33. మొఘలుల కాలంనాటి సైనిక అధికారులను ఏమని పిలిచేవారు? - మున్సబ్‌దార్లు
34. మున్సబ్‌దారీ విధానం అంటే - సైనిక విధానం
35. మన్సబ్‌దార్ల సంఖ్యను ఎక్కువగా పెంచిన మొఘల్ చక్రవర్తి - ఔరంగజేబు
36. మన్సబ్‌దార్ల పదవి వంశపారంపర్యం కాదు.
37. మొఘల్ పాలకులకు ప్రధాన ఆదాయ వనరు ఏది? - వ్యవసాయ ఉత్పత్తులపై పన్ను
38. అక్బర్ ఆర్థిక మంత్రి ఎవరు? - తోడరమల్లు
39. జబ్ద్ అనేది - మొఘలుల రెవెన్యూ విధానం
40. మొఘలులకు ఏ ప్రాంతంలో జబ్ద్ (రెవెన్యూ విధానం) విధానాన్ని అమలు చేయడానికి సాధ్యం కాలేదు? - గుజరాత్, బెంగాల్
41. మొఘలుల కాలంలోని పన్ను వసూలు అధికార్లు ఎవరు? - జమీందార్లు
42. అక్బర్ ఎక్కడ మత పెద్దలతో చర్చలు జరిపేవాడు? - ఇబాదత్‌ఖానా
43. అక్బర్ మత విధానాన్ని ఏమని పిలుస్తారు? - సుల్హ్ ఇ కుల్
44. అక్బర్ మత విధానం సుల్హ్ ఇ కుల్ లోని ప్రధాన అంశం - ప్రపంచ శాంతి
45. సుల్హ్ ఇ కుల్ పద్ధతి ద్వారా రాజ్యపాలన చేయడానికి అక్బర్‌కు ఎవరు సహాయపడ్డాడు? - అబుల్‌ఫజల్
46. సున్నీ ముస్లింలపట్ల అభిమానం చూపిన మొఘల్ చక్రవర్తి ఎవరు? - ఔరంగజేబు
47. జతపరచడం

| | | |
|---|---|---|
| 1. మన్సబ్ | ( ఎఫ్ ) | ఎ. మార్వాడ్ |
| 2. జమీందార్ | ( సి ) | బి. రెవెన్యూ అసైన్‌మెంట్ |
| 3. సిసోడియా రాజ్‌పుత్ | ( ఇ ) | సి. వంశపారంపర్య పద్ధతి |
| 4. రాథోడ్ రాజపుత్ | ( ఎ ) | డి. సుల్హ్ ఇ కుల్ |
| 5. అక్బర్ | ( డి ) | ఇ. మేవాడ్ |
| 6. జహంగీర్ | ( బి ) | ఎఫ్. శ్రేణి |

48. బాబర్ పరిపాలనా కాలం ఏది? 1526-1530
49. బాబర్ కాబూల్‌ను ఏ సంవత్సరంలో ఆక్రమించాడు? - 1504
50. బాబర్ ఇబ్రహిం లోడీని ఓడించి మొఘల్ రాజ్యస్థాపన చేసిన సం॥ - 1526
51. హుమయూన్ పరిపాలనా కాలం ఏది? క్రీ.శ.1530-1556
52. అక్బర్ పరిపాలనా కాలం ఏది? క్రీ.శ.1556-1605
53. జహంగీర్ పరిపాలనా కాలం ఏది? క్రీ.శ.1605-1627
54. షాజహాన్ పరిపాలనా కాలం ఏది? క్రీ.శ.1627-1658
55. ఔరంగజేబు పరిపాలనాకాలం ఏది? క్రీ.శ.1658-1707
56. ఔరంగజేబు బీజపూర్‌ను ఆక్రమించిన సం॥ - 1685
57. ఔరంగజేబు గోల్కొండను ఆక్రమించిన సం॥ -1687
58. మొఘల్ పాలకుల సరైన క్రమం - బాబర్, జహంగీర్, షాజహాన్, ఔరంగజేబు

## 15. భారతదేశంలో బ్రిటీష్ సామ్రాజ్యం

1. సమర్థవంతమైన మొఘల్ పాలకులలో చివరివాడు ఎవరు? - ఔరంగజేబు
2. ఔరంగజేబు ఏ సంవత్సరంలో మరణించాడు? - 1707
3. తూర్పు ఇండియా రాయల్ కంపెనీ ఏ దేశానికి చెందిన వ్యాపార సంస్థ? - ఇంగ్లండు
4. 1600లో భారతదేశంలో వర్తకం చేసుకోవడానికి తూర్పు ఇండియా కంపెనీకి గుత్తాధికారాన్ని ఇచ్చిన ఇంగ్లండు రాణి ఎవరు? - మొదటి ఎలిజబెత్

5. తూర్పు ఇండియా కంపెనీ (ఈస్ట్ ఇండియా కంపెనీ) ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉండేది? – లండన్
6. భారతదేశ పశ్చిమ తీరంలో పోర్చుగీసువారి స్థావరం ఏది? – గోవా
7. భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్న పోర్చుగీసు నావికుడు – వాస్కోడాగామా
8. వాస్కోడాగామా భారతదేశానికి సముద్రమార్గాన్ని ఏ సంవత్సరంలో కనుగొన్నాడు? – 1498
9. భారతదేశంలో వ్యాపారం కోసం ఏయే విదేశీయులు పోటీ పడ్డారు? – పోర్చుగీసువారు, బ్రిటీష్‌వారు
10. ఏ మొఘల్ చక్రవర్తి కాలంలో బ్రిటీష్ వారికి బెంగాల్‌పై హక్కు లభించింది? – షా అలం
11. బెంగాల్‌లో బ్రిటీష్‌వారి అధికారాన్ని ఎవరు నెలకొల్పారు? – రాబర్ట్ క్లైవ్
12. 1764లో ఫ్రెంచివారికి వ్యతిరేకంగా యుద్ధం చేసిన ఆర్కాట్ నవాబు ఎవరు? – అన్వరుద్దీన్
13. భారతదేశలో ఫ్రెంచి అధికార వ్యాప్తికి కృషిచేసిన గవర్నరు – డూప్లే
14. ముజఫర్ జంగ్‌ను దక్కన్ నవాబు చేసి, ప్రతిఫలంగా డూప్లే ఏయే ప్రాంతాలను పొందాడు? – పాండిచ్చేరి, మచిలీపట్నం
15. ప్లాసీ యుద్ధం ఏ సంవత్సరంలో జరిగింది? – 1757
16. 1757లో ప్లాసీ యుద్ధం ఎవరి మధ్య జరిగింది? – ఆంగ్లేయులు, బెంగాల్ నవాబైన సిరాజుద్దౌలాకు మధ్య
17. భారతదేశంలో బ్రిటీష్‌వారి అధికార స్థాపనకు కారణమైన యుద్ధం ఏది? – ప్లాసీ యుద్ధం
18. 1757లో జరిగిన ప్లాసీ యుద్ధం దేశ చరిత్రలో చాలా ముఖ్యమైనది. ఎందుకు? – ఈ యుద్ధం ద్వారా భారతదేశంలో బ్రిటీష్ వారి అధికార స్థాపన జరిగింది.
19. సైన్య సహకార పద్ధతిని అంగీకరించి, హైదరాబాద్ నిజాం బ్రిటీష్‌వారికి ఏ ప్రాంతాలను అప్పగించాడు? – ఉత్తర సర్కారులు
20. బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాడిన మైసూరు పాలకులు – హైదరలీ, టిప్పు సుల్తాన్
21. బ్రిటీష్‌వారిని ఎదిరించిన మరాఠీ పాలకులు – మహదిజీ సింధియా, నానా ఫడ్నవీస్
22. భారతదేశంలో బ్రిటీష్‌వారి అధికార స్థాపనకు కారకులైన గవర్నర్ జనరల్‌లు – రాబర్ట్ క్లైవ్, వారన్ హేస్టింగ్స్, వెల్లస్లీ
23. బ్రిటీష్‌వారు భారతదేశంలో తాము గెలుపొందిన రాజ్యాలలో నియమించిన అధికారిని ఏమని పిలుస్తారు? – రెసిడెంట్
24. 1857 తిరుగుబాటును ప్రారంభించినవారు – సిపాయిలు
25. 1857 తిరుగుబాటులో ఎవరెవరు పాల్గొన్నారు? – సిపాయిలు, రైతులు, గిరిజనులు, చేతివృత్తులవారు
26. సిపాయిల తిరుగుబాటు ఏ తేదీన ప్రారంభమైంది? – మే10, 1857
27. సిపాయిల తిరుగుబాటు మొదట ఎక్కడ ప్రారంభమైంది? – మీరట్
28. 1857 తిరుగుబాటుకు కారణాలు –
    → రాజ్యాలను పోగొట్టుకున్న కుటుంబాలు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉండుట
    → అధికపన్నులు వేయటం, నిర్దాక్షిణ్యంగా పన్నులు వసూలు చేయడం
    → అడవిపై తమ హక్కును కోల్పోతామని గిరిజనులు భావించడం
    → తమను క్రైస్తవులుగా మార్చుతారని హిందువులు, ముస్లింలు భయపడటం
    → ఎన్‌ఫీల్డ్ తుపాకులను ప్రవేశపెట్టడం వల్ల తమ మత విశ్వాసాలు దెబ్బతింటాయని సైనికులు భావించడం
29. 1857లో సిపాయిల తిరుగుబాటుకు కారణాలు –
    → జీతాలు సకాలంలో అందేవి కాదు.
    → బ్రిటీష్ సైనికులతో సమానంగా గౌరవం దక్కలేదు.
    → ఎన్‌ఫీల్డ్ తుపాకులవల్ల తమ మత విశ్వాసాలు దెబ్బ తిన్నాయని భావించడం.
30. 1857 తిరుగుబాటు కలకత్తా దగ్గరలో ఎక్కడ జరిగింది? – బారక్‌పూర్
31. 1857 తిరుగుబాటు కాలంలో ఎవరిని మొఘల్ చక్రవర్తిగా ప్రకటించారు? – బహదూర్‌షా
32. 1857 తిరుగుబాటులో పాల్గొన్న ఝాన్సీ పాలకురాలు ఎవరు? – లక్ష్మీ బాయి
33. మొఘల్ చక్రవర్తియైన బహదూర్ జఫర్‌ను ఎక్కడికి తరలించారు? – రంగూన్
34. చివరి మొఘల్ చక్రవర్తి ఎవరు? – బహదూర్ షా జఫర్
35. 1857 తిరుగుబాటు ముఖ్య ఫలితం – విక్టోరియా మహారాణి ప్రకటన
36. 1858 విక్టోరియా ప్రకటనలోని ముఖ్యాంశాలు –
    → భారతదేశాన్ని భారతీయ రాజులే పరిపాలిస్తారు.
    → భారతీయుల మతవిశ్వాసాలలో బ్రిటీష్ ప్రభుత్వం జోక్యం చేసుకోదు.
    → భారతీయులను ప్రభుత్వంలోకి తీసుకుంటాము.

M.V.Reddy .8978500780

37. బహదూర్ షా జఫర్‌ను, అతని కుమారులను అరెస్ట్ చేసిన బ్రిటీష్ అధికారి ఎవరు? - కెప్టెన్ హడ్సన్.

# 16. రాష్ట్ర శాసనసభ - చట్టాల తయారీ

1. దేని ఆధారంగా చట్టాలను చేస్తారు? - రాజ్యాంగ నియమాలు
2. రాష్ట్రాలలో చట్టాలను ఎవరు తయారు చేస్తారు? - గవర్నర్, విధాన సభ, శాసన మండలి
3. రాష్ట్ర శాసనసభలో భాగమైనవి ఏవి? - విధానసభ, శాసనమండలి మరియు గవర్నర్
4. రాష్ట్రాలలోని దిగువసభను విధానసభ అని, ఎగువ సభను శాసనమండలి అని అంటారు.
5. రాష్ట్రానికి చట్టాలు చేయడంలో కీలకమైన సభ ఏది? - విధానసభ
6. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో రెండు సభలు ఉన్నాయి. అంటే విధాన సభతో పాటు శాసన మండలి కూడ ఉంది.
7. ఆంధ్రప్రదేశ్ విధానసభలో మొత్తం ఎంతమంది సభ్యులు ఉంటారు? - 175
8. విధానసభ సభ్యులను ఏమని పిలుస్తారు? - యమ్.ఎల్.ఏ.
9. యమ్.ఎల్.ఏ. అంటే - మెంబర్ ఆఫ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ
10. రాష్ట్ర విధానసభ సభ్యులను ప్రజలే నేరుగా ఎన్నుకుంటారు?
11. విధానసభ సభ్యులను ఎన్ని సంవత్సరాల కాలపరిమితికి ఎన్నుకుంటారు? - 5 సంవత్సరాలు
12. విధానసభ కాలపరిమితి ముగియక ముందే రద్దు చేసే అధికారం ఎవరికి ఉంటుంది? - గవర్నర్
13. జాతీయ అత్యవసర పరిస్థితులలో విధానసభ కాలపరిమితిని పెంచే అధికారం ఎవరికి ఉంది? - పార్లమెంటుకు
14. జాతీయ అత్యవసర పరిస్థితి సమయంలో విధానసభ కాలపరిమితిని పార్లమెంటు ఎంతకాలంపాటు పొడిగించవచ్చు? - 12 నెలలు లేదా ఒక సంవత్సరం
15. విధానసభ సంవత్సరానికి కనీసం ఎన్ని సార్లు సమావేశం కావాలి? - 2 సార్లు
16. విధానసభ యొక్క రెండు సమావేశాల మధ్యకాలం ఎన్ని నెలలకు మించరాదు? - 6 నెలలు
17. ఒక రాష్ట్రంలోని విధానసభ సభ్యుల సంఖ్య దేనిమీద ఆధారపడి ఉంటుంది? - రాష్ట్ర జనాభా
18. ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కొక్క నియోజకవర్గంలో కనీసం ఎంతమంది ఓటర్లు ఉన్నారు? - 1,70,000
19. ఓటు హక్కు పొందడానికి అర్హత వయస్సు ఎంత? - 18 సంవత్సరాలు
20. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ శాసనసభ నియోజకవర్గాలు ఉన్న జిల్లా ఏది? - తూర్పు గోదావరి
21. ఆంధ్రప్రదేశ్‌లో తక్కువ శాసనసభ నియోజకవర్గాలు ఉన్న జిల్లా ఏది? - విజయనగరం
22. విధానసభ సభ్యునిగా పోటీచేయడానికి ఏయే అర్హతలు ఉండాలి? -
    - → భారతదేశ పౌరుడై ఉండాలి.
    - → 25 సంవత్సరాలు వయస్సు దాటి ఉండాలి.
    - → ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వపదవులలో ఉండరాదు.
    - → చట్టం నిర్దేశించిన ఇతర అర్హతలు కలిగి ఉండాలి.
23. ఎన్నికల మేనిఫెస్టో అంటే - అధికారంలోకి వస్తే తాము చేపట్టేబోయే కార్యక్రమాలను ఎన్నికల ముందు రాజకీయ పార్టీలు తెలియపరిచే పత్రం
24. ఓటర్లు అందరికీ ఎన్నికల కమీషన్ గుర్తింపు కార్డులను జారీ చేస్తుంది.
25. ఓటర్లు తాము ఎవరికి ఓటు వేసేది చెప్పకూడదు. ఓటు చాలా రహస్యంగా వేయాలి.
26. రాష్ట్ర ముఖ్యమంత్రిని ఎవరు నియమిస్తారు? - రాష్ట్ర గవర్నరు
27. రాష్ట్ర ముఖ్యమంత్రిగా గవర్నర్ ఎవరిని నియమిస్తాడు? - విధానసభలో మెజార్టీ స్థానాలు సాధించిన పార్టీ నాయకుడుని
28. చట్టాలను, అభివృద్ధి పథకాలను అమలు చేసే ప్రభుత్వ అంగం ఏది? - రాష్ట్ర మంత్రిమండలి
29. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే విధానసభలో ఎన్ని స్థానాలు గెలిచి ఉండాలి? - 88 స్థానాలు
30. రెండు, లేదా అంతకన్నా ఎక్కువ రాజకీయ పార్టీలు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వాన్ని ఏమని పిలుస్తారు? - సంకీర్ణ ప్రభుత్వం
31. రాష్ట్ర మంత్రి మండలి సభ్యులను ఎంపిక చేయడానికి, శాఖలు కేటాయించడానికి ఎవరికి అధికారం ఉంది? - ముఖ్యమంత్రి
32. రాష్ట్ర మంత్రిమండలి సభ్యులను ఎవరు నియమిస్తారు? - గవర్నరు
33. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కీలకమైన నిర్ణయాలను ఎవరు తీసుకుంటారు? - మంత్రి మండలి
34. విధాన సభ సమావేశాలను ఎవరు నిర్వహిస్తారు? - స్పీకర్
35. విధానసభ స్పీకర్‌ను ఎవరు ఎన్నుకుంటారు? - విధాన సభ సభ్యులు
36. ముఖ్యమంత్రి, రాష్ట్ర మంత్రిమండలి ఎవరికి బాధ్యత వహించాలి? - రాష్ట్ర శాసనసభకు

37. రాష్ట్రంలో చట్టాలను చేయడానికి ఎవరు ప్రతిపాదనలు చేస్తారు? - సాధారణంగా మంత్రులు, అధికార పార్టీ సభ్యులు ప్రతిపాదనలు చేస్తారు. ఒక్కోసారి ప్రతిపక్ష పార్టీ సభ్యులు కూడ చేయవచ్చు.
38. శాసనసభ ఆమోదం పొందక ముందు చట్టాన్ని బిల్లు అంటారు.
39. బిల్లు చట్టంగా మారాలంటే - శాసనసభ, శాసనమండలితో పాటు గవర్నరు ఆమోదం కావాలి.
40. ఆంధ్రప్రదేశ్ శాసనమండలి 1958లో ఏర్పాటు చేయబడి 1985 వరకు పనిచేసి మళ్లీ 2007లో ఏర్పాటై పనిచేస్తోంది.
41. రాష్ట్రంలో ఏది శాశ్వత సభ? - శాసనమండలి
42. శాసనమండలిని శాశ్వత సభ అని ఎందుకు పిలుస్తారు? -దానిలోని సభ్యులందరూ ఒకేసారి పదవీ విరమణ చేయరు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి 1/3 వ వంతు సభ్యులు మాత్రమే పదవీ విరమణ చేస్తారు.
43. శాసనమండలికి గల మరో పేరు - విధాన పరిషత్
44. శాసనమండలి సభ్యుల పదవీకాలం ఎంత? - 6 సంవత్సరాలు
45. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో మొత్తం సభ్యుల సంఖ్య - 50 మంది
46. శాసనమండలిలో ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి ఎంతమంది సభ్యులు పదవీ విరమణ చేస్తారు? - 1/3 వంతు
47. శాసనమండలి సభ్యుడుగా పోటీ చేయడానికి ఉండాల్సిన వయస్సు ఎంత? - 30 సంవత్సరాలు
48. శాసనమండలి సభ్యుడుగా పోటీ చేయడానికి ఉండాల్సిన అర్హతలు-
   → భారతదేశ పౌరుడై ఉండాలి.
   → 30 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలి.
   → ఎలాంటి లాభదాయకమైన ప్రభుత్వ పదవులను కలిగి ఉండరాదు.
49. శాసన మండలికి ఎంతమంది సభ్యులను శాసనసభ్యులు ఎన్నుకుంటారు? - 1/3 వంతు అంటే 17 మందిని
50. శాసనమండలికి ఎంతమంది సభ్యులను స్థానికసంస్థల ప్రతినిధులు ఎన్నుకుంటారు? - 1/3 వంతు అంటే 17 మందిని
51. శాసనమండలికి పట్టభద్రులు ఎంతమంది సభ్యులను ఎన్నుకుంటారు?- 1/12 వ వంతు అంటే 3 లేదా 4 మందిని
52. శాసనమండలికి ఉపాధ్యాయులు ఎంతమంది సభ్యులను ఎన్నుకుంటారు?-1/12 వంతు అంటే 3 లేదా 4 మందిని
53. శాసనమండలికి రాష్ట్ర గవర్నరు ఎంతమందిని నామినేట్ చేస్తాడు? - 1/6 వ వంతు అంటే 8 మందిని
54. రాష్ట్రంలో ఏ చట్టం చేయాలన్నా రెండు సభల ఆమోదం తప్పనిసరి.
55. రాష్ట్ర గవర్నరును ఎవరు నియమిస్తారు? - రాష్ట్రపతి
56. భారత రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ అధినేత ఎవరు? - గవర్నరు
57. రాజ్యాంగం ప్రకారం గవర్నర్ ఎవరి సలహాను అనుసరించి ప్రభుత్వాన్ని నడపుతాడు? - ముఖ్యమంత్రి, మంత్రిమండలి
58. రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వంలో కార్యనిర్వహణ అధికారాలు ఎవరికి ఉంటాయి? - గవర్నర్
59. ఆంధ్రప్రదేశ్ విధానసభలో ఎన్ని స్థానాలను షెడ్యూల్డు కులాలవారికి కేటాయించారు? - 29
60. ఆంధ్రప్రదేశ్ విధానసభలో ఎన్ని స్థానాలను షెడ్యూల్డు తెగలవారికి కేటాయించారు? - 7
61. ఏయే రాష్ట్రాలలో ద్విసభా విధానం అమలులో ఉంది? - ద్విసభా విధానం ఆరు రాష్ట్రాలలో అమలులో ఉంది. అవి, ఆంధ్ర ప్రదేశ్, బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తర ప్రదేశ్

## 17. జిల్లాలో చట్టాల అమలు

1. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం ఎన్ని జిల్లాలు ఉన్నాయి? - 13
2. జిల్లా పాలనలో ముఖ్య అధికారి ఎవరు? - జిల్లా కలెక్టరు
3. జిల్లా స్థాయిలో వివిధ శాఖల పనులను సమన్వయపరిచే అధికారి ఎవరు? - జిల్లా కలెక్టర్ లేదా జిల్లా మేజిస్ట్రేట్
4. జిల్లా మేజిస్ట్రేటుగా ఎవరిని పిలుస్తారు? - జిల్లా కలెక్టర్
5. మండల రెవెన్యూ అధికారికి మరో పేరు - తహసిల్దార్
6. మండల స్థాయిలో భూమికి సంబంధించిన రికార్డులను ఎవరు నిర్వహిస్తారు? - తహసిల్దార్ లేదా మండల రెవెన్యూ అధికారి
7. గ్రామ స్థాయిలో భూమికి సంబంధించిన రికార్డులను ఎవరు నిర్వహిస్తారు? - గ్రామ రెవెన్యూ అధికారి (వి.ఆర్.ఓ.)
8. రేషన్ కార్డులను జారీ చేయు అధికారి - తహసిల్దార్ లేదా మండల రెవెన్యూ అధికారి
9. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల రక్షణ చట్టం ఏ సంవత్సరంలో చేశారు? - 2002
10. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల రక్షణ చట్టం ఏ తేదీ నుండి అమలులో ఉంది? - 19.4.2002
11. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల రక్షణ చట్టంలోని ముఖ్యాంశాలుః

→ బోరు బావులును, బావులను తవ్వడానికి మండల రెవెన్యూ అధికారి అనుమతి తీసుకోవాలి.

→ అనవసరమైన పోటీని నివారించడానికి బావుల తవ్వకంలో నిర్ణీతమైన లోతును, దూరాన్ని పాటించాలి.

→ వర్షపు నీరు వృథా కాకుండా పరిరక్షణకు చర్యలు తీసుకోవడం.

→ పారిశ్రామిక సంస్థలు తప్పనిసరిగా వ్యర్థజలాలను శుద్ధిచేసి తిరిగి ఉపయోగించుకోవాలి.

→ మంచినీటి పరిరక్షణకు చర్యలు తీసుకోవడం

→ భూగర్భ జలాలు తగ్గిన ప్రాంతాలలో నదుల నుంచి ఇసుక తవ్వకం నిషిద్ధం

→ సామాజిక అడవుల పెంపకాన్ని విస్తృతపరచడం

→ చెట్లను అనుమతి లేకుండా నరకకూడదు. అనుమతి లేకుండా చెట్లను నరికితే అందుకు రెండు చెట్లను విధిగా పెంచాలి.

12. ఆంధ్రప్రదేశ్ నీరు, భూమి, చెట్ల రక్షణ చట్టం అమలుచేయడానికి ఏర్పరిచిన అథారిటీ ఏది? – ఆంధ్రప్రదేశ్ వాటర్, లాండ్ అండ్ ట్రీస్ ప్రొటెక్షన్ అథారిటీ ( WALTA )
13. WALTA యొక్క విస్తృత రూపం – ఆంధ్రప్రదేశ్ వాటర్, లాండ్, అండ్ ట్రీస్ ప్రొటెక్షన్ అథారిటీ
14. WALTA చట్టం అమలుకు ఏయే శాఖలు బాధ్యత వహిస్తాయి?

→ భూగర్భ వనరుల శాఖ – బోరుబావుల నమోదు, ఇసుక తవ్వకం, నీటివనరుల లభ్యత ప్రాంతాల వర్గీకరణ

→ మున్సిపల్ పరిపాలన,పట్టణ అభివృద్ధి శాఖ – వర్షపునీరు పరిరక్షణ, చెట్లునాటడం, కొత్త భవనాల నిర్మాణానికి అనుమతి

→ గనులు, భూగర్భశాఖ – నీటి స్థలాలలో ఇసుక తవ్వకం నియంత్రణ

→ అటవీ శాఖ – చెట్లు నరకడానికి ముందస్తు అనుమతి

15. పద్మనాభం నూతన భవనాన్ని నిర్మించాలని అనుకున్నాడు. అందుకు తన ఇంటికి సమీపంలోని నది నుండి ఇసుక తీసుకుని రావాలనుకున్నాడు. ఇందుకోసం ఎవరి అనుమతి తీసుకోవాలి? – మునిసిపల్ పరిపాలన, పట్టణ అభివృద్ధి శాఖ మరియు భూగర్భ వనరుల శాఖ అనుమతి తీసుకోవాలి.
16. అప్పారావు ఒక కాంట్రాక్టరు. అతడు అటవీ ప్రాంతంలో రాతిగనుల తవ్వకాన్ని ప్రారంభించాలని అనుకున్నాడు. ఏ శాఖల అనుమతి పొందాలి? – గనులు,భూగర్భ శాఖ

# 18. కులవివక్ష – సమానత్వానికై పోరాటం

1. బాల్యంలోనే కుల వివక్షను అనుభవించిన నాయకుడు – బి.ఆర్.అంబేద్కర్
2. భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షుడు – అంబేద్కర్
3. భారతదేశ మొట్టమొదటి న్యాయశాఖా మంత్రి – అంబేద్కర్
4. అంబేద్కర్ ఏ కులానికి చెందినవాడు? – మహర్
5. అంబేద్కర్ జీవిత కాలం ఏది? – 1891–1956
6. పాఠశాలలో వివక్షకు గురైన ప్రముఖ దళిత రచయిత – ఓం ప్రకాష్ వాల్మీకి
7. ఓం ప్రకాష్ వాల్మీకి యొక్క స్వీయ చరిత్రను ఏమని పిలుస్తారు? – జూఠన్
8. కుల వ్యవస్థ ఏ కాలంలో ఏర్పడింది? – వేద కాలం
9. వేదకాలంనాటి కులవ్యవస్థలో ఏయే వర్ణాలు లేదా కులాలు ఉండేవి? – బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర
10. జ్యోతి రావు గోవిందరావు పూలే ఏ రాష్ట్రానికి చెందిన సంఘ సంస్కర్త? – మహారాష్ట్ర
11. జ్యోతి రావు పూలే మరియు ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో స్త్రీ విద్యకు మార్గదర్శకులు.
12. 1873లో సత్యశోధక సమాజాన్ని ఎవరు స్థాపించారు? – జ్యోతిరావు పూలే
13. జ్యోతిరావు పూలే తన భార్యను విద్యావంతురాలిగా చేసి, బాలికలకోసం 1848లో ఒక పాఠశాలను ప్రారంభించాడు.
14. భారతదేశంలో మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేసింది ఎవరు? – సావిత్రిబాయి పూలే
15. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవలు చేస్తూ తనువు చాలించిన సంఘసంస్కర్త – సావిత్రిబాయి పూలే
16. దక్షిణ భారతదేశానికి చెందిన హేతువాది మరియు నిమ్నకులాల ఉద్యమ నాయకుడు – పెరియార్ ఇ.వి.రామసామి
17. “మనుషులందరూ సమానులేనని, ప్రతి వారు స్వేచ్ఛ, సమానత్వంతో జీవించడం వారి జన్మ హక్కు” అని తెలియజేసినది – పెరియార్ ఇ.వి. రామస్వామి
18. శ్రీ నారాయణ గురు ఏ రాష్ట్రంలో జన్మించాడు? – కేరళ
19. కేరళలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమించింది ఎవరు? – శ్రీ నారాయణ గురు
20. ‘ఒకే కులం, ఒకే మతం’ ‘ఒకే దేవుడు’ అన్న సిద్ధాంతాలను ఎవరు ప్రచారం చేశారు? – శ్రీ నారాయణ గురు

21. భారతదేశంలో దళితుల హక్కులకోసం పోరాటం చేసిన ప్రముఖ నాయకుడు - బి.ఆర్. అంబేద్కర్
22. నిమ్న కులాల వారి రక్షణకోసం రాజ్యాంగంలో చేసిన ఏర్పాటు -
   → ప్రతి ఒక్కరికీ సమాన హక్కులను, అవకాశాలను కల్పించారు.
   → అంటరానితనం పాటించడాన్ని ఒక నేరంగా పొర్కొన్నారు.
   → ప్రజలకు తమకు ఇష్టమైన పనిని చేయడానికి స్వేచ్ఛ కల్పించారు.
   → ప్రభుత్వ ఉద్యోగాలు వివక్ష లేకుండా అందరూ పొందవచ్చు.
23. మధ్యాహ్న భోజన పథకాన్ని భారతదేశంలో మొదటగా ప్రారంభించిన రాష్ట్రం ఏది? - తమిళనాడు
24. మధ్యాహ్న భోజన పథకంవల్ల ముఖ్య ప్రయోజనం ఏమిటి? - పాఠశాలల్లో హాజరు శాతం పెరగడం
25. ఆంధ్రప్రదేశ్‌లో మధ్యాహ్న భోజనపథకాన్ని ఎవరు నిర్వహిస్తున్నారు? - మహిళా స్వయం సహాయక బృందాలు

## 19. జీవనాధారం - పట్టణ కార్మికుల పోరాటాలు

1. కార్మికుల సంక్షేమం కోసం చేసిన చట్టాలను అమలు పరిచే శాఖ - కార్మిక శాఖ
2. బదిలీ కార్మికులు అని ఎవరిని పిలుస్తారు? - దినసరి కార్మికులను
3. శాశ్వత కార్మికులను సరైన కారణం చూపకుండా, పరిహారం చెల్లించకుండా పనినుండి తొలగించలేము.
4. కార్మికులకు వేతనాలు, ఇతర సౌకర్యాలు కల్పించడానికి యాజమాన్యంతో ఎవరు చర్చలు జరుపుతారు? - కార్మిక సంఘాలు
5. కార్మిక సంఘం అంటే - కార్మికుల సంక్షేమాన్ని కాపాడటానికి వారితో ఏర్పడిన ఒక వ్యవస్థ
6. శాశ్వత కార్మికులకు ఉండే సదుపాయాలు - ఉద్యోగ భద్రత, ఇ.ఎస్.ఐ.ద్వారా వైద్య సదుపాయాలు, ప్రావిడెంట్ ఫండ్, విహార యాత్ర అలవెన్స్, పనిచేసే చోట సురక్షిత చర్యలు
7. ప్రస్తుతకాలంలో చాలా కంపెనీలలో ఏ కార్మికుల సంఖ్య బాగా పెరుగుతోంది? - కాంట్రాక్ట్ మరియు దినసరి కార్మికులు
8. ఆంధ్రప్రదేశ్‌లోని ఇటుకుల బట్టీలలో పనిచేయడానికి ఏ రాష్ట్రం నుండి కార్మికులు వస్తున్నారు? - ఒడిసా
9. అసంఘటిత రంగానికి చెందిన కార్మికులు ఎవరు? - రైతు కూలీలు, భవన నిర్మారంగ కార్మికులు, వీధుల్లో తిరుగుతూ కూరగాయలు అమ్మేవాళ్ళు, కుటీర పరిశ్రమలలో పనిచేసేవారు, ధనిక ఇళ్ళలో ఉండే పనివాళ్ళు
10. అసంఘటిత రంగంలోని కార్మికులకోసం పనిచేస్తున్న అతి పెద్ద యూనియన్ - స్వయం ఉపాధి మహిళా సంఘం ( SEWA )
11. 1971లో స్వయం ఉపాధి మహిళా సంఘం (SEWA) ను ఎక్కడ ప్రారంభించారు? - అహ్మదాబాద్
12. ప్రస్తుతం అసంఘటిత రంగ కార్మికుల కోసం పనిచేస్తున్న స్వయం ఉపాధి మహిళా సంఘం ( SEWA ) ఎన్ని రాష్ట్రాల్లో పని చేస్తోంది? - 9 రాష్ట్రాలు

## 20. జానపదులు - మతం

1. ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ప్రసిద్ధిచెందిన గ్రామ దేవత - పోచమ్మ
2. పశు సంపదను కాపాడే దేవత, నీటి దేవతగా ఎవరిని పూజిస్తారు? - మైసమ్మ
3. చెరువు కట్టమీద బండరాయి రూపంలో ఏ దేవతను నిలిపి పూజిస్తారు? - కట్టమైసమ్మ
4. సముద్రంలోకి చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు ఏ దేవతను పూజిస్తారు? - గంగమ్మ
5. అంటురోగాల నుండి, దుష్టశక్తుల నుండి కాపాడమని ప్రజలు ఏ దేవతను పూజిస్తారు? -ఎల్లమ్మ
6. పంటలను తెగుళ్ళ నుండి, దొంగలనుండి, జంతువుల నుండి కాపాడమని ప్రజలు ఏ దేవున్ని పూజిస్తారు? - పోతరాజు
7. వ్యవసాయదారులు సున్నం వేసిన బండరాయిని తమ పొలాల్లో ఒక మూలన ఉంచి ఏ దేవుడిగా భావించి పూజలు చేస్తారు? - పోత రాజు
8. గొర్రెలను పెంచేవారు, ఆవులను మేపేవారు ఏవరిని దేవుళ్లుగా పూజిస్తారు? - బీరప్ప, కాటమరాజు
9. పశుపాలకులు పచ్చిక బయళ్ళలో పశువులను మేపుకునే హక్కుల గురించి నెల్లూరు రాజుతో యుద్ధం చేసినది - కాటమరాజు
10. జానపద పండుగలలో జంతుబలి ఒక సాధారణమైన ఆచారం.
11. చాలామంది జనపద దేవుళ్లు, దేవతలు స్థానిక వీరులు.
12. తెలంగాణలో గిరిజన సమస్యల పరిష్కారంకోసం పోరాడిన మహిళలు - సమ్మక్క, సారక్క
13. తెలంగాణ ప్రాంతంలోని గిరిజనులు జరుపుకునే ముఖ్యమైన జాతర - సమ్మక్క, సారక్క
14. తెలంగాణలోని ఏ జిల్లాలో సమ్మక్క, సారక్క జాతర జరుపుకుంటారు? - వరంగల్ జిల్లా
15. తెలంగాణలోని ఏ గ్రామంలో సమ్మక్క, సారక్క జాతర జరుగుతుంది? - మేడారం
16. ఉత్తరాంధ్ర ప్రాంతంలో నిర్వహించే గ్రామదేవత ఉత్సవం ఏది? - సిరిమాను ఉత్సవం

17. ఉత్తరాంధ్రలో జరుపుకునే సిరిమాను ఉత్సవం ఏ రాజుల కాలంలో ప్రారంభమైంది? – విజయనగర రాజులు
18. సిరిమాను ఉత్సవానికి మరో పేరు – పైడి తల్లి ఉత్సవం
19. సిరిమాను ఉత్సవంలో ఎవరిని అమ్మవారిగా భావించి సిరిమానుపై కూర్చోబెట్టి పూజలు చేస్తారు? – ఆలయపూజారిని
20. ఉత్తరాంధ్రలో సిరిమాను ఉత్సవాన్ని ఏ నెలలో జరుపుతారు? – సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో
21. పైడితల్లి ఉత్సవంలో ముఖ్యమైనవి – తోలేళ్ళ ఉత్సవం
22. రైతులు విత్తనాలను అమ్మవారి సన్నిధిలో ఉంచి పూజలు చేసే ఉత్సవం ఏది? – తోలేళ్ళ ఉత్సవం
23. చెడుకు వ్యతిరేకంగా పోరాడి అమరులైన వారి గౌరవార్థం ముస్లింలు జరుపుకునే పండుగ – మొహర్రం
24. మహ్మద్ ప్రవక్త మరణానికి జ్ఞాపకార్థం ముస్లింల జరుపుకునే పండుగ – మొహర్రం
25. ఇరాక్‌లో జరిగిన కర్బలా యుద్ధంలో మహమ్మద్ ప్రవక్త మనమడు చనిపోయాడు.
26. ముస్లింలు పీరీలను ఊరేగిస్తూ జరుపుకునే పండుగ – మొహర్రం
27. ముస్లిం వలీల వర్ధంతులను ఏ ఉత్సవంగా జరుపుకుంటారు? – ఉర్సు ఉత్సవాలుగా
28. అమీన్‌పీర్ దర్గా ఎక్కడ ఉంది? – కడప
29. అమీన్‌పీర్ దర్గా ఎవరి సమాధి? – ఖాజాపీరుల్లా హుస్సేని సమాధి
30. ఎవరి జ్ఞాపకార్థం అమీన్‌పీర్ దర్గా దగ్గర ఉర్సు ఉత్సవం జరుగుతుంది? – సయ్యద్ షా అరిపుల్లా హుస్సేనీ
31. ముషాయిరా అంటే – కవితా గోష్టి
32. ఆంధ్రప్రదేశ్‌లో రొట్టెల పండుగ ఏ జిల్లాలో జరుగుతుంది? – నెల్లూరు
33. మొహర్రం నెల ప్రారంభమైన తర్వాత వచ్చే 11వ రోజు నుండి మూడు రోజుల పాటు రొట్టెల పండుగ జరుగుతుంది.
34. నెల్లూరు జిల్లాలో ఏ దర్గా దగ్గరలోని చెరువులో రొట్టెల పండుగ జరుపుతారు? – బారాషహీద్ దర్గా
35. తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిచెందిన పండుగ ఏది? – బోనాలు
36. బోనాలు పండగ సందర్భంగా అందంగా అలంకరించిన పువ్వులతో నిండిన కుండలను స్త్రీలు తలలపై పెట్టుకుని ఊరేగింపులో పాల్గొంటారు. దీనిని ఏమని పిలుస్తారు? – ఘటం
37. 1450 సంవత్సరాల కాలంలో శ్రీనాధుడు రచించిన గ్రంథం ఏది? – పల్నాటి వీర చరిత్ర కథ
38. శ్రీనాధుడు రచించిన పల్నాటి వీర చరిత్రలో ఏ కథ గూర్చి వర్ణించాడు? – పోతరాజు
39. వల్లభ రాయుడు రచించిన క్రీడాభిరామంలో ఏవరి గూర్చి ఉంది? – పల్నాటి వీరులు
40. నేటికి 300 సంవత్సరాల క్రితం తెలుగులో అత్యంత విజ్ఞతతో కూడుకున్న పద్యాలను ఎవరు రాశారు? – యోగి వేమన

## 21. దైవ సంబంధ భక్తి మార్గాలు

1. ఆళ్వార్లు అంటే – విష్ణుభక్తులు
2. నయనార్లు అంటే – శివ భక్తులు
3. ప్రముఖ భారతీయ తత్వవేత్త శంకరాచార్యులు ఏ రాష్ట్రంలో జన్మించాడు? – కేరళ
4. అద్వైత సిద్ధాంతాన్ని ప్రభోదించిన తత్వవేత్త ఎవరు? – శంకరాచార్యులు
5. జీవాత్మ, పరమాత్మ ఒక్కటేనని, అదే పరమసత్యమని ప్రవచించిన తత్వవేత్త – శంకరాచార్యులు
6. దక్షిణ భారతదేశానికి చెందిన ప్రముఖ తత్వవేత్త – రామానుజులు
7. ముక్తికి విష్ణువుమీద గాఢమయిన భక్తి ఉత్తమ సాధనమని విశ్వసించిన తత్వవేత్త – రామానుజులు
8. విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రవచించిన తత్వవేత్త – రామానుజుడు
9. రామానుజుడు ఆళ్వారులవల్ల ప్రభావితుడయ్యాడు.
10. మహారాష్ట్రలో భక్తి సాంప్రదాయానికి ముఖ్యమైన కేంద్రం – పండరీపురం
11. వీరశైవ ఉద్యమాన్ని ప్రారంభించినవారు – బసవన్న, ఆయన సహచరులైన అల్లమ ప్రభువు, అక్కమహాదేవి
12. వీరశైవ ఉద్యమం ఏ ప్రాంతంలో మొదలైంది? – కర్ణాటక
13. "ఇతరుల బాధను అర్థం చేసుకునేవాళ్లే వైష్ణవులు" అని అన్న ప్రఖ్యాత గుజరాతీ భక్తుడు ఎవరు? – నర్సీ మెహతా
14. మరాఠీ భక్తి గీతాన్ని ఏమని పిలుస్తారు? – అభంగ్
15. ముస్లిం మత సాధువులను ఏమని పిలుస్తారు? – సూఫీలు
16. ఇస్లాం మత సూత్రాలు – ఏకోశ్వరోపాసన, విగ్రహారాధన చేయరాదు, సామూహిక ప్రార్థనలు నిర్వహించుట
17. షరియత్ అంటే – ముస్లిం పండితులు రూపొందించిన పవిత్ర న్యాయం
18. మధ్య ఆసియా ప్రాంతపు గొప్ప సూఫీలు – ఘజిలీ, రూమీ, సాదీ

19. సూఫీ విధానంలో జిక్ర్ అనగా - ఒక నామాన్ని, సూత్రాన్ని జపించడం
20. జిక్ర్, రక్స్, సిల్‌సిలా ............ఈ పదాలు దేనికి సంబంధించినవి? - సూఫీతత్వశ్రీం
21. సూఫీ గురువుల పరంపరను ఏమంటారు? - సిల్‌సిలా
22. సూఫీ గురువుల పరంపరలో అత్యంత ప్రభావవంతమైనది - చిష్టీ పరంపర
23. సూఫీ సాధువుల గోరీలను ఏమని పిలుస్తారు? - దర్గా
24. వరంగల్లు దగ్గరున్న బమ్మెర గ్రామంలో నివసించిన కవి - పోతన
25. తెలుగులో భాగవతాన్ని రచించిన కవి - పోతన
26. 'సహజ కవి' అనేది ఎవరికి బిరుదు? - పోతన
27. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రముఖ వాగ్గేయకారుడు - తాళ్లపాక అన్నమాచార్య
28. పదకవితా పితామహుడుగా ప్రసిద్ధిచెందిన వాగ్గేయకారుడు - తాళ్లపాక అన్నమాచార్య
29. తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వైభవాన్ని కీర్తనల రూపంలో రాయడానికి, పాడటానికి తన జీవితాన్ని అంకితం చేసినది - అన్నమాచార్య
30. అన్నమయ్య శ్రీ వెంకటేశ్వరస్వామిపై ఎన్ని కీర్తనలు రాశాడు? - 30,000
31. "బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటే, ఏ కులజుడైననేమి ఎవ్వడైనానేమి" అనే కీర్తనలను ఎవరు రాశారు? - అన్నమయ్య
32. అన్నమాచార్యులు రచించిన 'బ్రహ్మమొక్కటే పరబ్రహ్మమొక్కటె' అనే సంకీర్తన ప్రధానాంశం - సర్వమానవ సమానత్వం
33. కృష్ణుని పూజించి హరే కృష్ణ మంత్రాన్ని బహుళ ప్రచారంలోకి చెచ్చినవాడు - చైతన్య మహాప్రభు
34. భక్త రామదాసుగా ప్రసిద్ధుడైన కంచర్ల గోపన్న ఎవరి భక్తుడు? - శ్రీరాముడు
35. వాగ్గేయకారుడు అంటే - స్వయంగా రచించి గానం చేసే వ్యక్తులు
36. భద్రాచలంలో శ్రీరాముని దేవాలయాన్ని పునరుద్ధరించినది - భక్త రామదాసు
37. దాశరథి శతకం పేరుతో పద్యాలు రాసినది ఎవరు? - భక్త రామదాసు
38. 'ఏ తీరుగ నను దయ చూచెదవో, ఇన వంశోత్తమ రామా' అనే కీర్తనను రాసినది- భక్త రామదాసు
39. రామచరిత మానస్ అనే కావ్యాన్ని ఎవరు రచించాడు? - తులసీదాస్
40. తులసీదాస్‌కు సమకాలికుడు ఎవరు? - శంకరదేవుడు
41. నామ్‌ఘర్ పేరుతో మందిరాలను నెలకొల్పినవాడు - శంకరదేవుడు
42. రాజపుత్ర స్త్రీ, మేవారు రాజకుంటుంబం వారి కోడలు అయిన భక్తి ఉద్యమకారిణి - మీరాభాయి
43. మీరాభాయి ఎవరి శిశ్యురాలు? - రవిదాసు
44. ముస్లిం నేతపనివాళ్ల కుటుంబంలో పెరిగిన భక్త సాధువు - కబీరు
45. కబీర్ రచనలను సాఖీలు అంటారు.
46. గురునానక్ ఏర్పరిచిన పవిత్ర స్థలానికి ఏమి పేరు? - ధర్మశాల
47. నామ్, దాన్, ఇస్నాన్ అనే మాటలను ఎవరు చెప్పాడు? - గురునానక్
48. నామ్ జప్నా, కీర్త్ కర్నా, వంద్ చక్నా అనే మాటలు ఎవరి బోధనలను గుర్తు చేస్తాయి? - గురునానక్

## 22. రాజులు – కట్టడాలు

1. కుతుబ్ మీనార్‌ను ఎక్కడ ఉంది? - ఢిల్లీ
2. 1199లో కుతుబ్ మీనార్‌లోని మొదటి అంతస్తును ఎవరు నిర్మించారు? - కుతుబుద్దీన్ ఐబక్
3. కుతుబ్ మీనార్‌లోని శాసనాలు ఏ భాషలో ఉన్నాయి? - అరబ్బీ భాష
4. కుతుబ్ మీనార్ ఐదు అంతస్తుల కట్టడం
5. కుతుబ్ మీనార్ మొదటి అంతస్తును కుతుబుద్దీన్ ఐబక్ నిర్మించగా, 1229లో మిగిలిన అంతస్తులను ఎవరు నిర్మించారు? - ఇల్‌టుట్‌మిష్
6. ఖువ్వత్ అల్ ఇస్లామ్ మసీదును ఎక్కడ నిర్మించారు? - ఢిల్లీ
7. రెండు నిలువు స్తంభాలపైన అడ్డంగా దూలాలను ఉంచి పై కప్పు, ద్వారాలు, కిటికీలను అమర్చేవారు. ఇలాంటి కట్టడాన్ని ట్రాబీట్ లేదా కార్‌బెల్డ్ అని పిలిచేవారు.
8. క్రీ.శ.999లో కందరీయ మహాదేవ శివాలయాన్ని నిర్మించిన చందేల రాజు - ధంగ దేవుడు
9. తంజావూరులోని రాజరాజేశ్వర దేవాలయాన్ని ఎవరు నిర్మించారు? - రాజరాజదేవుడు
10. బృహదీశ్వరాలయం ఎక్కడ ఉంది? - తంజావూరు

11. ఖువ్వత్ అల్ ఇస్లాం మసీదు యొక్క ప్రవేశ ద్వారం ఏది? – అలయ్ దర్వాజా
12. కాకతీయుల రాజధాని ఏది? – ఓరుగల్లు
13. ఓరుగల్లు కోట మధ్యలో కాకతీయులు నిర్మించిన దేవాలయం ఏది? – స్వయంభూ శివాలయం
14. స్వర్ణ దేవాలయం గా పిలువబడే హర్మిందర్ సాహిబ్ ఎక్కడ ఉంది? – అమృత్‌సర్
15. పాండ్య రాజైన శ్రీమార శ్రీవల్లభుడు శ్రీలంకమీద దాడి చేసి ఏ రాజును ఓడించాడు? – సేన 1
16. సింహళం మీద దండెత్తి బంగారంతో చేసిన బుద్ధ విగ్రహాన్ని దోచుకెళ్లిన పాండ్య రాజు ఎవరు? – శ్రీమార శ్రీ వల్లభుడు
17. పాండ్య రాజధాని ఏది? – మధుర
18. పాండ్య రాజధానియైన మధుర మీద దండెత్తమని తన సేనానిని ఆదేశించిన సింహళరాజు – సేన 2
19. శివాలయాన్ని నిర్మించి దానిలో ఓడిపోయిన రాజుల దగ్గరి నుంచి తాను తీసుకున్న లేదా బహుమతిగా పొందిన విగ్రహాలతో నింపాడు? – రాజేంద్ర 1
20. కళింగ అని పిలువబడిన రాష్ట్రం – ఒరిస్సా
21. పూర్వం బెంగాల్ ప్రాంతాన్ని ఏ రాజవంశంవారు పాలించారు? – పాల వంశీయులు
22. గజనీ మహమూద్‌కు సమకాలీకుడైన చోళ రాజు – రాజేంద్ర 1
23. భారతదేశ దేవాలయాలపై దండెత్తి సంపదను, వగ్రహాలను దోచుకెళ్ళిన రాజు – గజనీ మహమూద్
24. సోమనాద్ దేవాలయంపై దాడి చేసిన ముస్లిం పాలకుడు – గజనీ మహమూద్
25. ఎవరి పాలనాకాలపు నిర్మాణశైలిలో విమానాలు, గోపురాలు కలిసి ఉంటాయి? – విజయనగర రాజులు
26. విజయనగర రాజుల రాజధాని ఏది? – విజయనగరం
27. విజయనగర రాజులు విరూపాక్ష దేవాలయాన్ని ఎక్కడ నిర్మించారు? – హంపీ
28. విజయనగర రాజుల కాలంనాటి పద్మ మహల్ ఎక్కడ ఉంది? – చంద్రగిరి
29. విజయనగర రాజుల నిర్మాణాలలో చెప్పుకోదగినది ఏది? – మహానవమి దిబ్బ
30. విజయనగర రాజులు నవరాత్రి పూజ, దసరా ఉత్సవాలను నిర్మించడానికి ఏ వేదికను నిర్మించారు? – మహానవమి దిబ్బ
31. తన స్వీయ చరిత్రలో తోటలమీద తనకు ఉన్న మక్కువను వివరించిన మొఘల్ చక్రవర్తి – బాబర్
32. చార్ బాగ్ అంటే నాలుగు భాగాలుగా విభజించబడిన ఉద్యానవనం
33. చార్ బాగ్ ఉద్యానవనంలో హుమయూన్ సమాధి నిర్మితమైంది. దీనినే అష్ట బిహిస్ట్ అని పిలుస్తారు.
34. విజయనగర రాజులు నవరాత్రి పూజ, దసరా దర్బారును నిర్వహించడానికి నిర్మించిన వేదిక ఏది? – మహానవమి దిబ్బ
35. తోటలమీద తనకున్న మక్కువను ప్రదర్శించిన మొఘల్ చక్రవర్తి ఎవరు? – బాబర్
36. ఉద్యాన వనాలను నిర్మించిన మొఘల్ చక్రవర్తులు ఎవరు? – అక్బర్, షాజహాన్, జహంగీర్
37. దివాన్ ఇ ఖాస్, దివాన్ ఇ ఆమ్ అనే భవనాలను నిర్మించిన మొఘల్ చక్రవర్తి ఎవరు? – షాజహాన్
38. రాజు యొక్క సింహాసనం క్రింద ఉన్న స్తంభాన్ని ఏమని పిలుస్తారు? – కిబ్లా
39. ఢిల్లీలోని ఎర్రకోటను కట్టించిన మొఘల్ చక్రవర్తి – షాజహాన్
40. ఆగ్రాలోని తాజ్‌మహల్‌ను ఎవరు నిర్మించారు? – షాజహాన్
41. షాజహాన్ పరిపాలనా కాలంలో రాజధాని నగరం – ఆగ్రా
42. షాజహాన్ తాజ్ మహల్‌ను ఏ నది ఒడ్డున నిర్మించారు? – యమునా
43. షాజహాన్ పాలరాతితో నిర్మించిన సమాధి ఏది? – తాజ్ మహల్
44. షాజహాన్ పెద్ద కుమారుడు – దారా షుకో
45. జోత్‌బాయి రాజమందిరం ఎక్కడ ఉంది? – ఫతేపూర్ సిక్రి

***<u>ఉపాధ్యాయ మిత్రులకు సూచన</u> –*** **విద్యార్థులచేత ప్రతి పాఠాన్ని చదివించి, తర్వాత ఈ ప్రశ్నలను వేయడం మంచిది.**

**NMMS** ***పరీక్ష రాస్తున్న మన విద్యార్థినీ విద్యార్థులకు ఉపయోగకరమని భావిస్తూ ............***

***యమ్.వెంకట్రమణారెడ్డి, ఎస్.ఏ. (సోషియల్)***
***జి.ప.ఉన్నత పాఠశాల, సదుం, చిత్తూరు జిల్లా***
***8978500780***

M.V.Reddy.8978500780